Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక




ఆదివారం 22 డిసెంబర్ 2024 / సంపుటి: 23 సంచిక: 297 పేజీలు: 12 వెల: రూ.4.00
TELANGANA & ANDHRA PRADESH

# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర



- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా
- సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం
- గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం

**బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు**

- పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన,
- అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్,
- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం,
- కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు,
- రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి

- పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...
- కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
- సమాజం ఎటువైపు పోతుంది..
- హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

**తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు**

**కొడంగల్‌ను అభివృద్ధి చేయడం తప్పా**

**విద్య,వైద్య సౌకర్యాలు వారికి వద్దా**

**బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్**




హైదరాబాద్,డిసెంబర్21 : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు. ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని

మిగతా 4లో..

# కువైట్ ఓ మినీ ఇండియా

**ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోదీ**




కువైట్,డిసెంబర్21 : పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4

మిగతా 2లో..

## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

- తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
- థియేటర్ నాకు గుడి లాంటిది
- అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది
- ఆరోజు జరగిన ఘటన తెల్లారి తెలిసింది
- బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం
- మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ



మిగతా 5లో..

హైదరాబాద్,డిసెంబర్21 : థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు

## ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

- టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
- రేవతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్
- ఆ కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్21 : సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




మిగతా 2లో..

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

**ఉత్తరాంధ్ర వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**




మిగతా 4లో..

అమరావతి,డిసెంబర్21 : అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు

# ముఖ్యమంత్రిది డొల్ల నీతి..

- తెలివి తక్కువతనంతో హామీలు ఇచ్చానని సీఎం రేవంత్ ఒప్పుకున్నడు
- కేసీఆర్ చెప్పినట్లే రైతుబంధు రాం..రాం అయ్యింది..
- వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినోడు ఎవడు..?
- ఎన్ని అబద్ధాలైనా అవలోకగా చెప్పే సామర్థ్యం..
- ఓటుకు నోటు దొంగ చెప్పినవన్నీ అబద్ధాలే..
- సబ్ కమిటీ వేసింది రైతుబంధు ఎగ్గొట్టేందుకే..
- ముష్టి వేస్తున్నడని అహంకారపు మాటలు..
- ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నది..
- సీఎం రేవంత్‌వి నికృష్టపు మాటలు..
- రైతుబంధు దేశానికే ఆదర్శం..
- ప్రభుత్వాన్ని నమ్మడం లేదు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ మండిపాటు..



మిగతా 2లో..

# గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యం

**సర్పంచ్‌లు తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు**

**డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని**

**రూ.105 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం**

**రెండోరోజూ గిరిజన గ్రామాల్లో పవన్ పర్యటన**




విజయనగరం,డిసెంబర్21 : ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ భాగస్వామి అయ్యాడంటే.. ప్రతీ గిరిజన యువకుడు ప్రభుత్వంలో వున్నట్టే లెక్క అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజల ఆవేదన, బాధ తెలుసుకోవడం కోసమే అటవీ ప్రాంతంలో పర్యటించామన్నారు. రూ.105 కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోసమో, ఓట్ల కోసం మా ప్రభుత్వం పనిచేయదని.. ప్రజల కష్టాలు, కన్నీళ్లలో మేం వున్నామని కచ్చితంగా చెబుతున్నామన్నారు. 19 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గుమ్మంతి పర్యటనలో గిరిజనుల సమస్యను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకున్నారు. 'డోలీ మోతల విముక్త ఏపీ'లో భాగంగా మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. గిరిజన యువత తలుచుకుంటేనే మార్పు సాధ్యమని.. ప్రభుత్వం మారింది, పంచాయతీ

మిగతా 4లో..

**ఓట్ల కోసం తాము పనిచేయడంలేదు**

**మాకు ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం**

**ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**




# మళ్లీ జీఎస్టీ బాదుడు..

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- 1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ
- 10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ
- షూస్, వాచీలపై పన్ను రేటు 28%కి పెంచాలని సిఫార్సు
- ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పై 5%కి జీఎస్టీ తగ్గించే యోచన
- సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ 5%కి తగ్గించాలని సిఫార్సు
- ఈ ప్రొడక్ట్స్ పై పన్నుల్లో మార్పులు
- 148 పదార్థాలపై ప్రతిపాదిత మార్పులు
- పలు వస్తువులపై పెరగనున్న జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం




మిగతా 2లో..

న్యూఢిల్లీ,డిసెంబర్ 21: రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో

## ముఖ్యమంత్రిది డొల్ల నీతి..

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,డిసెంబర్21 :

తెలివి తక్కువతనంతో అడ్డగోలు హామీలు ఇచ్చానని.. తనకు పాలన చేతకావడం లేదని సీఎం రేవంత్ ఒప్పుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'ఒకటి మాత్రం తేటతెల్లమైపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి ఒక కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చి అప్రూవ్వర్ అయిపోయారు. నావల్ల కాదు ప్రభుత్వం నడపడం. నేను ఇచ్చిన హామీలు అన్నీ తెలివితక్కువతనంతో ఇచ్చాను. నాకు తెల్వది ఆరు గ్యారంటీల అమలు సంగతి, రుణమాఫీ గానీ. ఏదో తెల్వకుండా కేవలం ఓట్ల కోసం మాత్రమే నేను హామీలు ఇచ్చాను. అప్పుడు బుకాయింపు మాటలు చెప్పిన. కానీ, తంతే గారెల బుట్టలో పడ్డట్టు అనుకోకుండా అడ్డమారి గుడ్డిదెబ్బలెక్క ముఖ్యమంత్రి అయిన. ఇప్పుడు నేను ముఖ్యమంత్రి అయ్యాక. నాకు ప్రభుత్వం నడుపొస్తలేదు. వ్యవహారం తెలుస్తు లేదంటే రేవంత్‌రెడ్డి స్టేట్‌మెంట్ రేవంత్‌రెడ్డి అక్కసుతో కూడిన మాటల్లో బయటపడ్డది. మేం సూటిగా అడిగాం. రూ.49,500కోట్లు అన్నారు కదా? స్టేట్ లెవల్ బ్యాంకర్ల కమిటీ మీటింగ్‌లో రుణమాఫీపై. సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ చేసేస్తాం అన్నారు ఎందుకు చేయలేదని అడిగాం. రూ.49,500 కోట్లు మళ్లీ రూ.40వేలకోట్లు ఎట్ల అయ్యింది? శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు రూ.26వేలకోట్లు ఎట్ల అయ్యింది? ఇవాళ రూ.20వేలకోట్లు ఇచ్చి చేతులు దులుపుకొని సిగ్గులేకుండా రుణమాఫీ వందశాతం అయ్యిందని చెబుతున్నవ్ అని అడిగినం' అన్నారు.

'బమ్మిని తిమ్మిని చేసి.. మసిపూసి మారేడు కాయ చేసి.. రాష్ట్రవ్యాప్తంగా చూస్తున్న రైతులకు మాత్రం స్పష్టంగా అర్థమైంది. ఈ ముఖ్యమంత్రి డొల్ల నీతి.. డొల్ల మాటలు. రైతు రుణమాఫీ విషయంలో చెప్పిన, చేసిన ప్రచారం అంతా ఉత్తదే అని వాళ్ల ఎమ్మెల్యేలు తేల్చేశారు. వాళ్ల ఎమ్మెల్యేలకు రెండురోజులు ట్రెయినింగ్ ఇచ్చారట. అబద్ధాలు చెప్పే శిక్షణ సరిగా ఇచ్చినట్లు లేరు. ఒక ఎమ్మెల్యేలు లేచి మా దగ్గర 70శాతం రుణమాఫీ అయ్యింది అన్నడు. ఇంకొక ఎమ్మెల్యే లేచి మా దగ్గర 70శాతం కాకపోతే అర్జెంటుగా రాజీనామా చేస్తానని ఎగురుతున్నడు. వాస్తవం ఏంటంటే.. సీఎం వందశాతం అంటున్నడు. ఎమ్మెల్యేలు 70శాతం అంటున్నరు. ఏ గ్రామంలో కూడా వాస్తవం ఏంటంటే.. 25-30శాతానికి మంచి రుణమాఫీ జరుగలేదు. అందుకే నేను సవాల్ చేశాను. నీ సొంత ఊరు కొండారెడ్డిపల్లి పోదామా? నీ సొంత నియోజకవర్గం కొడంగల్ పోదమా..? రుణమాఫీ కాలేదు ఇది అక్షర సత్యం. ఎస్ఎల్‌బీసీలో రూ.49,500కోట్లు అని చెప్పి.. ఇవాళ రూ.20వేలకోట్లు అని చెప్పి.. ఇప్పటికీ డిపాజిట్ చేసింది రూ.12 నుంచి రూ.13వేలకోట్లకు మంచి రైతుల ఖాతాల్లో పడలేదు. ఇది వాస్తవమని శాసనసభా వేదికగా రుజువు చేయగలిగినం. దాంతో సీఎం తట్టుకోలేకపోయిండు' అంటూ మండిపడ్డారు కేటీఆర్.

'రుణమాఫీ విషయంలో వాళ్ల బండారం బయటపడే వరకు బాధైంది. నువ్వు రైతు భరోసా ఎగ్గొట్టినవ్. ఆ రోజు ఇదే ముఖ్యమంత్రి.. ఎవడైయ్య అవులగాడు.. ఎవడయ్య దీవానాగాడు.. రైతుబంధు బంద్ అవుతుందని చెప్పినవాడు ఎవడూ అంటూ నోరుపారుసుకున్నడు ఎంపీ, పీసీసీ అధ్యక్షుడిగా. మరి ఇవాళ వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టిన అవులగాడు ఎవడు? దీవానాగాడు ఎవడు? వ్యవసాయ మంత్రి చెప్పాలంటే..? ఏం చేయాలో తెలియక.. నోటికి వచ్చిన కారుకూతలు. అక్కసుతో కూడిన మాటలు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి లేదు కాబట్టే.. రేవంత్‌రెడ్డి చెప్పిన మాటల్లో నిజాయితీ ఉంటే.. ఆయన ఎన్నికలు ముందు ఏమన్నడు. డిసెంబర్ 3 ముందుకు తీసుకుంటే ఎకరానికి రూ.5వేలు.. తర్వాత తీసుకుంటే ఎకరానికి రూ.7500 నేను ఇస్తానని చెప్పిండు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పిండు. ఇప్పటి దాకా రుణాలు తీసుకోని రైతులుంటే.. ఉరుక్కుంటూపోయి తెచ్చుకోండి రుణమాఫీ నేను చేస్తానని చెప్పిండు. ఇవాళ రాష్ట్ర రైతాంగం తరఫున అడుగుతున్నాం బీఆర్ఎస్ తరఫున. ఏమయ్యాయి నీ మాటలు. ఉరుక్కుంటూ పొమ్మనవ్. రైతులు రూ.2లక్షలు, రూ.3లక్షలు లోన్లు తెచ్చుకున్నారు. ఇవాళ మోసం చేస్తూ.. నీ మాయమాటలతో బుకాయించి.. 25శాతం రుణమాఫీ చేసి 100శాతం అయ్యిందని రూ.550కోట్లతో పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకున్నవ్. ఈ మాట మేం అడిగివే వరకు ఉక్రోషం వచ్చింది సీఎం. రైతుబంధు ఎగ్గొట్టావా? లేదా? అని అడిగే వరకు ఉక్రోషం వచ్చింది. రుణమాఫీ చేయని మాట వాస్తవం కాదా? అంటే ఉక్రోషం వచ్చింది. తట్టుకోలేక పచ్చి అబద్ధాలు చెబుతున్నడు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు విషయంలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఆయన ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు. అసెంబ్లీలో మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేసీఆర్ 11 విడుతల్లో ఆయన ప్రభుత్వం రూ.72వేలకోట్లు రైతుబంధు డబ్బులు నగదు బదిలీ పథకం భారతదేశంలో అతిపెద్ద పథకం. అది సక్సెస్‌ఫుల్‌గా అమలు చేశారో.. దాన్ని కూడా బద్నాం చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. రూ.22వేలకోట్లు దుర్వినియోగం జరిగిందని చెబుతున్నరు. ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు వింటే.. మీడియా మిత్రులను కోరుతున్నా. దయచేయి ఆయనేం దేవుడు కాదు.. ఆయన చెప్పింది భగవద్గీత కాదు.. ఖురాన్ కాదు.. బైబిల్ కాదు' అన్నారు.

'ఆయన పచ్చి దొంగ. ఓటుకునోటుకు దొంగ. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలు. ఎందుకంటే సీఎం ఇవాళ ఎట్ల మాట్లాడిండు? రూ.22వేలకోట్లు రియల్ ఎస్టేట్ వాళ్లకు వెళ్లినయ్. క్రషర్స్‌కు పోయినయ్, రోడ్లల్లో ఉన్న భూములకు పోయినయ్ అంటున్నడు. ఆయన మాట్లాడితే మైక్ కట్‌కాదు. ఎన్ని అబద్ధాలైనా అవలోకగా చెప్పే సామర్థ్యం రేవంత్‌రెడ్డికి. 'కానీ, వాస్తవం ఏంటీ? నేను మంత్రిని అడిగిన. మంత్రి చెబుతున్నడు. రూ.22వేలకోట్లు సాగు చేయని వాటికి ఏవైతే ఉన్నయో.. అవి కూడా ఉన్నయ్ అంటున్నడు. రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు అర్థం కావాలి. ఒక పత్తిచేను ఉంటే.. సంవత్సరంలో ఎనిమిది నెలలు పంట ఉంటది. కంది చేను ఉంటే.. ఎనిమిది నెలలు ఉంటది. పత్తయినా, కందయినా ఎనిమిది నెలల పంట. వీళ్ల లెక్క ఉన్నదంటే.. మిగతా నాలుగు నెలలను రైతులు సహజంగా విడిచిపెడుతారు' అని కేటీఆర్ గుర్తు చేశారు.

'ఆ నాలుగు నెలలను లెక్కలోకి తీసుకొని.. అయినా రెండోవిడత రైతుబంధు ఇచ్చారు.. అవన్నీ దుర్వినియోగమయ్యాయని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతున్నది. కంది, పత్తిని పండించే రైతులకు రేపటి రోజున మీరు రెండో పంటకు రైతుబంధు ఇవ్వరా? పత్తి రైతులు 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నరు. వారికి రెండో పంటకు రైతుబంధు ఇచ్చే ఉద్దేశం లేనట్టుంది కాబట్టే.. రూ.22వేలకోట్లకు నూకి ఇష్టంవచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నరు. నేను ప్రభుత్వాన్ని.. మంత్రిని ఆ లిస్ట్ ఇవ్వాలని అడిగాను. క్రషర్స్.. రోడ్లల్ల పోయిన భూములు అంటున్నరు ఆ లిస్ట్ ఇవ్వాలని అడిగాను. శాసనసభలో పెడితే మాకు తెలుస్తుంది.. ప్రజలకు తెలుస్తుంది. ఎక్కడ ఏ సర్వే నెంబర్‌లో దుర్వినియోగం అయ్యిందో తేలిపోతుందని అడిగాం. కానీ, మంత్రి తెలివిగా చెప్తున్నారు. రెండోపంట పండించని వారి కూడా లిస్ట్ ఇందులోనే ఉంది.. ఇవన్నీ కలిపే రూ.22వేలకోట్లు అని చెబుతున్నడు. నేను మళ్లీ చెబుతున్న. పత్తిరైతులు, కంది రైతులు మోసపోకండి. ఆయన మాట్లాడిన రూ.22వేల కోట్లల్లో మీరు ఏదైతో రెండోపంట వేయలేదో దాని గురించే మాట్లాడుతున్నరు' అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ రైతుబంధుపై సబ్ కమిటీ వేసింది రైతుబంధు ఎగ్గొట్టేందుకేనని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్కారు తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ ఎన్ని అబద్ధాలు అంటే.. తెలంగాణలోని రైతుల ఆత్మహత్యలపై కూడా ప్రభుత్వం కూడా దిగజారింది. 2014లో అధికారంలో వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు సంవత్సరానికి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం.. 1348 రైతు ఆత్మహత్యలు జరిగాయి. 2015లో 1400, 2016లో 645, 2017లో 851, 2018లో 908 రైతు ఆత్మహత్యలు జరిగాయి. 2019లో రైతుబంధు స్టార్ట్ అయ్యాక 2019లో 499, 2020లో 471, 2021లో 359, 2022లో కేవలం 178 రైతు ఆత్మహత్యలు జరిగాయి. ఇది రైతుబంధు, రైతుబీమా ప్రభావం కాదా? పెరిగిన వ్యవసాయ విస్తరణ ఫలితం కాదా? అందుబాటులోకి వచ్చిన చెరువులు, కాళేశ్వరం ప్రాజెక్టులతో స్థిరీకరించబడ్డ సాగు కాదా? వ్యవసాయం కాదా? ఇది ప్రామాణికం కాదా?' అంటూ నిలదీశారు.

'రైతు ఆత్మహత్యల్లో భారతదేశంలో తెలంగాణ భాగస్వామ్యం 11శాతం ఉండేది. దాన్ని 1.57శాతానికి తగ్గిస్తే.. దాన్ని కూడా చిన్నగా చేసి.. చూపే చిల్లరప్రయత్నం రేవంత్‌రెడ్డి చేసిండు. ఇంకా నికృష్టపు మాటలు. వీళ్లు మాకు అప్పచెప్పిన నాటే సర్‌ప్లస్‌గా ఇచ్చినం అని చెబుతున్నడు. రేవంత్‌రెడ్డికి చరిత్ర తెలియదు.. వర్తమానం తెల్వదు. లెక్కలు అంతకన్నా తెల్వదు. తెలంగాణ, ఆంధ్రాతో కలిసిన నాడే 1956 సంవత్సరంలో సర్‌ప్లస్ స్టేట్. 1968లో సర్‌ప్లస్ స్టేట్ తెలంగాణ మొదటి సారి ప్రారంభమైనప్పుడు. 2001లో రెండోదశ ఉద్యమం ప్రారంభమైనప్పుడు సర్‌ప్లస్ స్టేట్. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు సర్‌ప్లస్ స్టేట్. కొత్తగా నీ కాంగ్రెస్ పార్టీ పీకింది లేదు. ఇచ్చింది ఏం లేదు. మీ ప్రభుత్వం ఊడబొడిచిందేమీ లేదు. ఇంకా సిగ్గుమాలిన మాట. ఒక సంవత్సరంలో రూ.20వేలకోట్లు రుణమాఫీకి ఇచ్చినం అన్నడు. కేవలం ఇచ్చింది లెక్కగడితే రూ.12వేలకోట్లు దాటదు. కానీ, అదే మా ప్రభుత్వం పదేళ్లలో రూ.28వేలకోట్ల రుణమాఫీ రెండు దఫాల్లో. మరో వైపు రూ.73వేలకోట్ల రైతుబంధు. ఈ రెండు కలిపితే రైతుల ఖాతాల్లో పైసలు లెక్కపెడితే రూ.లక్ష కోట్లు దాటింది' అని తెలిపారు. 'ఇవాళ రైతుబంధు భారతదేశానికి ఆదర్శమైంది. పీఎం కిసాన్‌గా పేరు మారింది. కృషిబంధు బెంగాల్‌లో.. ఇంకా చాలా రాష్ట్రాల్లో పేరు మారింది. ఇవాళ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాం. రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. సబ్ కమిటీ వేసిందే టైమ్‌పాస్‌కి, రైతుబంధు ఎగ్గొట్టెందుకు, కోత పెట్టేందుకు. ఉద్యోగస్తులకు నేను ఇయ్యా రైతుబంధు ఇవ్వనని ఎందుకు చెప్పలేదు అని నేను ఇవాళ అడిగినా.. ఉద్యోగస్తుడి తల్లిదండ్రులు వ్యవసాయదారులైతే.. ఆ ఉద్యోగస్తుడు వ్యవసాయ కుటుంబం నుంచే.. సాయంత్రం ఉద్యోగం నుంచి వస్తే పోయి వ్యవసాయం చేయడా? ఆయనకు భూమితో ఉన్న కనెక్షన్ ఎందుకు కట్ చేస్తున్నవ్. ఆయనను ఎందుకు రైతుగా గుర్తిస్తలేవు అని అడిగినాను. తెలంగాణలో 1.30కోట్ల పాన్ కార్డులు ఉన్నయ్. పాన్ కార్డ్ నిబంధన పెడితే మిగేలదీ ఎవరు? ఆలోచించాలని కోరిన. ఐటీ అంటున్నవ్.. ఆదాపు కట్టె వారిలో రైతుబిడ్డలు అయిన ఉద్యోగులు ఉన్నరు. జర్నలిస్ట్‌లు ఉన్నరు. ఐటీ కట్టేవారందరికీ రైతుబంధు తీసేస్తానంటే.. ఎవడు మిగులుతడు ? అందుకే నేను అడిగినా సమాధానం లేదు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాం..రాం అవుతుందని ఎన్నిలకు ముందు కేసీఆర్ అన్నారని.. ప్రస్తుతం ఆయన చెప్పినట్లుగా అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్ విషయంలో కాంగ్రెస్ సర్కారుపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. 'ఎటుపెట్టి వీళ్ల సిద్ధాంతం ఒకటే. ఎన్నికలకు ముందు అందరికీ అన్నీ.. ఎలక్షన్లు అయిపోయాయి కదా? కొందరికి కొన్ని. అట్ల కటింగ్‌లు పెట్టి ఏదో రకంగా తప్పించుకోవాలన్న ఎజెండా తప్ప వీళ్లకు చిత్తశుద్ధి లేదు. ఆత్మహత్యల విషయంలో తప్పుడు మాటలు చెప్పారు. వానాకాలం రైతుబంధు ఎగొట్టారు. రూ.700కోట్లు బోనస్ ఇచ్చామంటున్నరు. ఆ బోనస్ బోగస్ అని చూపించాం ఈ రోజు. మేనిఫెస్టోలో పెట్టింది దొడ్డు వడ్లకు. సన్నాలకని సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టారు అని అడిగినం. అదేవిధంగా రైతుభరోసా అని పేరు మార్చారు తప్పా.. డబ్బులు పెరగలేదు. మార్పు మార్పు అంటే.. ప్రజలు కోరుకున్నది పేరు మార్పు కాదు గుణాత్మకమైన మార్పు. మాకు ఎక్కువ డబ్బులు రావాలి.. ఎక్కువ పెట్టుబడి సాయం కావాలని ఆలోచన చేశారు. అందుకే ప్రభుత్వాన్ని అడిగినం' కేటీఆర్ తెలిపారు. 'వానాకాలం ఎగొట్టారు.. మళ్లీ ఆ ప్రయత్నం చేయొద్దని చెప్పాం. పెంచిన రైతు భరోసా ఇవ్వాలని చెప్పాం. ప్రభుత్వానీ మేం నమ్మడం లేదు. వాళ్లు చెప్పే కాకి లెక్కలు నమ్మడం లేదు. రూ.22వేలకోట్ల దారి మళ్లినయ్.. దుర్వినియోగం జరిగిందని రేవంత్‌రెడ్డి చెబుతున్నడు. ఆయన మాటలు నేను కాదు.. ఎవరూ నమ్మడం లేదు. పచ్చి అబద్ధాలను ఆలంభనగా చేసుకొని బతికే వ్యక్తి. చేసిన అరకొర రుణమాఫీని.. డబ్బా కొట్టుకొని ఎవరూ చేయనిది చేసినా అని చెప్పుకున్నడు. ఆ నాడు రైతుబంధుకు రాంరాం అయితది.. నేను ముందే చెబుతున్న కాంగ్రెస్‌కు ఓటేస్తే అని కేసీఆర్ చెప్పారో.. అది ఇవాళ వాస్తవం అయ్యింది. 12 నెలలు రైతుబంధు ఎండబెట్టి.. 12 రోజుల్లో ఇచ్చినమని చెప్పుకునే సిగ్గుమాలిన ప్రయత్నం చేస్తున్నరు. సన్నాలకు రూ.700కోట్ల బోనస్ ఇచ్చినమని చెప్పుకుంటున్నరు. రూ.7500కోట్ల రైతుబంధు ఎగొట్టినమని చెబుతలేరు. ఎగ్గొట్టింది కేవలం వానాకాలం మాత్రమే కాదు. రైతుభరోసా అని పేరు మార్చినవ్ కాబట్టి.. ఈ సంవత్సర కాలంలో 70లక్షల రైతుల కుటుంబాలకు నీ ప్రభుత్వం బాకీ ఉన్న మొత్తం రూ.26,775కోట్లు' అని కేటీఆర్ తెలిపారు. 'నువ్వే (రేవంత్‌రెడ్డి) చెప్పినవ్. కేసీఆర్ ఎకరానికి రూ.5వేలు ఇస్తుండు.. నేను రూ.7500 ఇస్తా అని చెప్పినవ్. కేసీఆర్ ముష్టి వేస్తున్నడు అని ఆనాడు ఎటకారపు మాటలు మాట్లాడినవ్. అందుకే ఇవాళ అడుగుతున్నం. నీ ప్రభుత్వం రైతులందరికీ కేవలం రైతుభరోసా విషయంలోనే రూ.26,775 కోట్లు బాకీ ఉన్నారు. ఇవాళ అరకొర రుణమాఫీ చేశారో.. అందులో రూ.20వేలకోట్లు రుణమాఫీ బాకీ ఉన్నది. ఇవాళ ఎంత అన్యాయం అంటే.. ఈ ప్రభుత్వం మాటలు మేం నమ్మమని ఊరికే అనడం లేదు. రూ.22వేల కోట్లు దారిమళ్లినయ్.. ఏదో తప్పు జరిగింది అనే వాతావరణం కల్పించి.. రేపు పత్రికల్లో తాటికాయంత అక్షరాలతో వచ్చేటట్టు మీడియా మేనేజ్‌మెంట్.. హెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ చేసి.. రైతుబంధు డబ్బులన్నీ ఖరాబ్ అవుతున్నాయి కదా? ఇన్ని రోజులు కేసీఆర్ ఖరాబ్ చేసిండు కదా అనే ఓ అభిప్రాయం కలిగే విధంగా చేసి కటింగ్ పెట్టే ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమం అంతా జరుగుతున్నది' అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలోని ఉద్యోగులు, రాష్ట్రంలో పాన్‌కార్డ్ హోల్డర్లకీ, పత్తి, కందిరైతులకు.. సోయా రైతులకు కూడా నా విజ్ఞప్తి ఇదే. ఈ ప్రభుత్వం ఇవాళ ఎత్తగొట్టే ప్రయత్నం చేస్తున్నది. రైతుబంధుకు రాం రాం చెప్పే ప్రయత్నం చేస్తున్నది. మనం అందరం ఈ ప్రభుత్వంపై ఎక్కడిక్కడ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులను స్థానిక సంస్థల్లో నిలదీయండి. ఇప్పుడు సంక్రాంతి తర్వాత అంటున్నరు. అదే ఏ సంక్రాంతి చెప్పడం లేదు. 2024 సంక్రాంతా? 2025 సంక్రాంతా? రుణమాఫీ విషయంలోనూ ఇలాగే చెప్పారు. డిసెంబర్ 9న సంతకం అన్నరు.. మళ్లీ మరిచిపోయారు. డిసెంబర్ 9 రెండుసార్లు దాటిపోయినా రుణమాఫీ కాలేదు. అందుకే రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాం' అన్నారు.

## కువైట్ ఓ మినీ ఇండియా

గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

## రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

- కెటీఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్21 :

రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అ÷-దదె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. రుణమాఫీ పేరుతో ఆ రోజు పెట్టిన నిబంధనల వల్ల నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో కొందరికి అర్హత లేదన్న మాట వాస్తవమేనని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నీ చేశామని, ఇంకా రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎందుకు పెండింగ్ లో ఉందో కేటీఆర్ చెప్పాలన్నారు. భూమి లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.కి గ్యాస్ ఇచ్చింది. 500, మరియు రూ. ఇవ్వబోతోంది. భరోసా కింద 12వేలు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో భూమిలేని పేదలకు ఏం ఇచ్చారో మంత్రి సీతక్క చెప్పాలని డిమాండ్ చేశారు.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్లు: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని GOM సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళ్లు, క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55th GST Council Meeting Decesions: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ (Nirmala Sitharaman) అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. AAC బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్



రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం (Fortified rice)పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా GST కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ & లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం GST చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు, 18 శాతం విధించారు. స్విగ్గీ జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం GSTని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్న 'బీమాపై పన్ను రేటు తగ్గింపు' అంశాన్ని కౌన్సిల్ మరోమారు వాయిదా వేసింది, ప్రజలను నిరాశకు గురి చేసింది. ఈ అంశంపై మంత్రుల బృందం భేటీలో ఏకాభిప్రాయం లేకపోవడంతో తదుపరి పరిశీలన కోసం బీమా అంశాలపై నిర్ణయాన్ని కౌన్సిల్ పోస్ట్‌పోన్ చేసింది. వాస్తవానికి, టర్మ్ పాలసీలు సహా వయోజనలు తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలపై టాక్స్‌ను రద్దు చేసేందుకు మంత్రుల బృందం ఓకే చెప్పింది. సాధారణ ప్రజలు తీసుకునే రూ.5 లక్షల లోపు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపైనా జీఎస్టీని రద్దు చేయాలని, రూ.5 లక్షలు దాటిన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలకు ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై కౌన్సిల్ మీటింగ్ ప్రారంభంలోనే చర్చ జరిగినప్పటికీ, మరింత లోతైన చర్చ కోసం వాయిదా వేసింది. తి గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై చర్చించారు. కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదనపై , గడియారాలు, పెన్నులు, బూట్లు, దుస్తులు వంటి విలాసవంతమైన వస్తువులపై టాక్స్ పెంపు సహా 148 వస్తువులపై పన్ను రేట్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉన్న GST శ్లాబ్‌లతో పాటు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను కూడా ప్రవేశపెట్టడం, హానికర ఉత్పత్తులకు 35 శాతం టాక్స్ స్లాబ్‌ను వర్తింపజేయడంపై, కూల్‌డ్రింక్స్‌తో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేసే ప్రతిపాదన కౌన్సిల్ దగ్గర ఉంది. రూ.1500 వరకు ఉండే రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 విలువైన దుస్తులపై 18%, రూ.10,000 కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని ప్రతిపాదన చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరితో పాటు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులు, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రుల బృందం మధ్య చర్చల తరువాత మరింత సమీక్ష అవసరమని పేర్కొంటూ బీమా సంబంధిత జివిస్టి మార్పులకు సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు వివిధ మీడియా నివేదికలు తెలిపాయి. దీనిపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని కొందరు సభ్యులు చెప్పారు. మేము జనవరిలో మళ్లీ సమావేశమవుతాము" అని బీమాపై జివోఎంకు నేతృత్వం వహిస్తున్న బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి చెప్పారు. శనివారం జరిగిన 55వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని జీఎస్టీ కౌన్సిల్ వాయిదా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని సాంకేతిక చర్చలు అవసరమని కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు. దీనిపై అదనపు చర్చల కోసం మంత్రుల బృందం ను నియమించింది. కాగా సమావేశానికి ఏపీ ఆరి?క మంత్రి పయ్యావుల కేశవ్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్ ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఏపీలో రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోంది. నీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి ఏపీ సీయం చంద్రబాబు పట్టిసీమ ద్వారా కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుంది. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలో తక్కువ వర్షపాతం నమోదవుతుంది. కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఏపీలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఈఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90:10 పద్ధతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి. గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్ టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులివ్వాలి" అని పయ్యావుల కేశవ్ ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సంత్ గడ్గే బాబా 68వ వర్ధంతి వేడుకలు

## - త్వరలో కరీంనగర్‌లో సంత్ గడ్గే బాబా విగ్రహం ఆవిష్కరణ...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్21(ది క్రైమ్ న్యూస్):** సంత్ గడ్గే బాబా మహరాజ్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని రజక సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని స్థానిక కరీంనగర్ బోయవాడ ఎల్ఐసి ఆఫీస్ చౌరస్తా వద్ద గడ్గే బాబా చిత్రపటానికి పూలదండ వేసి వారి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మన రజక సంఘం జాతీయ కోఆర్డినేటర్ కొల్లూరు మల్లేశ్ కుమార్ మాట్లాడుతూ సంత్ గడ్గే బాబా గొప్ప సంఘ సంస్కర్త, అని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సహచరులు, సమాజం లోని మూఢ ఆచారాలను రూపుమపుటకు, పేదలకు విద్య అందించుటకు అనేక విద్యాలయాలు వసతి గృహాలు వారు నెలకొల్పడం జరిగిందని అన్నారు. శుచి శుభ్రత కోసం స్వయంగా వీధులు ఊడ్చి, తన కీర్తనలతో జాతిని జాగృతం చేసి చైతన్యం కలిగించిన మహానుభావులు వారి వర్ధంతి ప్రతి ఒక్కరూ జరుపాలని,వారు రజక దోబీ కులస్థులు ఐనా కానీ సమ సమాజ నిర్మాణానికి వెలుగు చూపిన గాడ్గె మహారాజ్ గారు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీంరావు అంబేద్కర్ కి అంత్యంత సన్నిహితులు అని అన్నారు.గడ్గె బాబా పండరి పూర్ ఇతర ప్రదేశాల్లో వారి ట్రస్ట్ ద్వారా నిర్మించిన భవనాలు చివరి దశలో అంబేద్కర్ ద్వారా నడిచే ట్రస్ట్ కు వారి చేతి ముద్రతో ఇచ్చి గొప్పగా కార్యక్రమాలు చేపట్టారు అని బాబా మహారాజ్ చేసే సమాజ పరిణామ క్రమంను ఆకలిపు చేసుకున్న మహాత్మ గాంధీ ముగ్ధులు అయి వారిని చాల ప్రశంసించారు. సంత్ గడ్గె బాబా పేరు తో యునివర్సిటీ అమరావతి జిల్లాలో మహారాష్ట్ర లో గొప్పగా ఉన్నది అని అన్నారు.భారత దేశంలో,విదేశాల్లో బాబా వర్ధంతి కి నివాళులు, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. కరీంనగర్ పట్టణంలొ త్వరలోనే సంత్ గడ్గె బాబా మగరాజ్ విగ్రహం నెలకొల్పి ఘనంగా జయంతి వేడుకలు జరుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మైకేల్ శ్రీనివాస్, దుద్దెల శ్రీధర్, కొత్తకొండ శ్రీనివాస్, డి ప్రశాంత్, బిజిగిరి నవీన్ కుమార్, నారాయణ, కొమరయ్య, లక్మన్, రమేష్, రవి, బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తోర్తి శ్రీనివాస్, బాలయ్య, లింగమూర్తి కనకయ్య మల్లయ్య, జక్కన్ సంపత్, కొత్తకొండ రవి, కాళిదాసు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు కార్పొరేషన్లో విలీనం చేసుకున్న 8గ్రామాలే అభివృద్ధికి నోచుకోలేదు..

## - కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు - బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్, డిసెంబర్21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, ఈ విషయంలోప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్నామని బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని మాట్లాడారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు పూర్తిస్థాయిలో నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీసం స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో విలీనమైన గ్రామాల్లో ప్రస్తుత డివిజన్లో ప్రత్యేక నిధులు కేటాయించి , ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.

# భగవతి , ఆర్విన్ ట్రీలో ముందస్తు గణిత దినోత్సవం






**కరీంనగర్ టౌన్, డిసెంబర్21(ది క్రైమ్ న్యూస్):** స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాలల ఛైర్మన్ బి. రమణ రావు, కరెస్పాండంట్ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి , దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఆరంభించగా విద్యార్థులు గణిత విద్వాంసుడు రామానుజన్ ఘనతను చాటుతూ గీతాలాపనతో ఆకట్టుకున్నారు. గణితంలోని సమస్యలను ఎంతో సులువుగా పరిష్కరించే విధానాలను పలువురు విద్యార్థులు చక్కగా వివరించారు. గణితం అంటే భయం లేదని తమ నృత్య గీతాలతో చిన్నారులు చాలా చక్కగా అభినయించారు. రామానుజన్ నంబర్ 2520 , 1729, వారి యొక్క జీవితం, గణితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా చక్కగా వివరించారు. గణిత ప్రాజెక్టులతో వేదికను చక్కగా అలంకరించారు. పాఠశాలల ఛైర్మన్ బి. రమణ రావు మాట్లాడుతూ గణితం అంటే నిత్య జీవితంలో అడుగడుగునా మనకు ఎదురయ్యే ప్రతీ అనుభవంలో ఉంటుందని , గణితం లేకుండా ఏదీ ఉండదని , దానిని అనుసరించే విధానంలో గణితం యొక్క విజయం దాగి ఉంటుందని తెలియచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను గణిత ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేశారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** టేబుల్ టెన్నిస్ క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీలలో మెన్, ఉమెన్,అండర్- 11,13,15,17,19 బాల బాలికల విభాగంలో మొదటి స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రోత్సాహంతో, విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక రావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ గా కనిపిస్తుందా...

# గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..

## - మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...



**కరీంనగర్ టౌన్, డిసెంబర్21(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి, అసలు కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా, మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయా యన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని,అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు.వాటి పురోగతి ఏమిటి, పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి, వాటిని ఏయే పనులకు వినియోగించారు, ఎంత ఖర్చు చేశారు. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైన కార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# మైనారిటీ బాలికల పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు...



**జమ్మికుంట డిసెంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్. 1) విద్యార్థులు శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

# మైలారం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంతో పాటు తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. పౌష్టికాహార విలువలు, స్థానికంగా దొరికే పండ్లు, ఆహార పదార్థాలను వాడడం వాటి లాభాల గురించి తెలియపరుస్తూ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు విరివిగా వాడాలని మంచి ఆహారపు అలవాట్లను గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. పిల్లలు రకరకాల ఆహార పదార్థాలను ప్రదర్శించగా ఆహార పదార్థం పేరు, దాని తయారీ, దాని వల్ల లాభాలు మొదలగు అంశాలు తెలియజేయడం తో పాటుగా రకరకాల ఆహార పదార్థాలను తీసుకొచ్చిన పిల్లలను మరియు తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ప్రేమలత, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ఉపాధ్యాయ సిబ్బంది రాం.రాజయ్య, ప్రణీత, మహేష్, సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం...




**జమ్మికుంట డిసెంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా సెయింట్ థామస్ పాఠశాలలో విద్యార్థులచే ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ధ్యానము వలన మనసు శరీరము ప్రశాంతంగా ఉంటుందని ఏకాగ్రత శక్తి, జ్ఞాపకశక్తి పెరుగుతుందని ప్రతిరోజు విద్యార్థులు ధ్యానం కోసం 20 నిమిషములు కేటాయించాలని పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## ఇ.వి.ఎం లు కాదు ..అసలు సమస్య తెలుసుకోవాలి

ఇ.వి.ఎంలపై సుప్రీంకోర్టులో మరో వ్యాజ్యం దాఖలయింది. దీనిపై జనవరి 20వ తేదీతో ప్రారం భమయ్యే వారంలో విచారణ జరగనుంది. న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరుపుతుందని శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ప్రకటించింది. ఇదే తరహా ఉపశమనం కోరుతూ దాఖలైన పిటిషన్‌లను కోర్టు గతంలో తిరస్కరించిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో తిరిగి బ్యాలెట్ పత్రాలను ప్రవేశపెట్టాలన్న పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్‌లో తిరస్కరించిన సంగతి కూడా తెలిసిందే. మరోవైపు, ఎన్నికల విధానాలు, ఈవీఎంల స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ఆరోపిస్తున్నాయి. వాస్తవానికి, ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని తెరమీదకు తెస్తోంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత కూడా అదే జరుగుతోంది. ఇ.వి.ఎం గురించి తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. అయితే, ఎన్నికల సమగ్రతకు సంబంధించి ఈవీఎం అంశం ఒక్కటే లేదు. ఇంకా చాలా అంశాలున్నాయని కాంగ్రెస్ తెలుసుకోవాలి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. వీటిపై మాట్లాడాల్సిన అవసరం చాలా ఉంది. వాస్తవానికి ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు ఈ జాబితాలోకి రాదు. కాంగ్రెస్ ఓ తప్పుడు అంశంపై గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని విడగొట్టుకున్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి.ఇ.వి.ఎం లలో అవకతవకల గురించి పదే పదే లేవనెత్తడం ద్వారా ఎన్నికల సమగ్రతకు సంబంధించిన నిజమైన, తీవ్రమైన అంశాలు వెనక్కి పోతున్నాయి. ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లు లేని పోలింగ్ బూత్‌లలో, ఒక పార్టీ ఆధిపత్యమే వున్న చోట ఇ.వి.ఎం లను ఎత్తుకుపోవడానికి గల అవకాశాలనేవి వాటిలో ఒకటి. పోలింగ్ ముగిసే సమయంలో చాలా చోట్ల పెద్ద ఎత్తున ఓటింగ్ శాతం నమోదు కావడంపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఇది సందర్భోచితమైన అంశంగా వుంది. ఈ ధోరణిని ఎన్నికల కమిషన్ సంతృప్తికరమైన రీతిలో వివరించడం లేదు. దీనికి తోడు పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లు నమోదు కావడం, తొలగించడమనేది కూడా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోన్న ధోరణిగా వుంది. ఎన్నికల కమిషన్ దీన్ని పెద్దగా పట్టించుకోనట్లు కనిపిస్తోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు




జరగనున్న ఢిల్లీలో, ముస్లిం ఓటర్ల పేర్లను ఎంపిక చేసి మరీ తొలగించినట్లు ఆరోపణలున్నాయి. యు.పి ఉప ఎన్నికల్లో, బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని ఊహించిన ఓటర్లను నిలువరించేందుకు పోలీసులు పక్షపాతంతో వ్యవహరించడం వివాదాస్పదమైంది. ఇక ఎన్నికల షెడ్యూలు అనేది మరో తీవ్రమైన అంశం. ఎన్నికల కమిషన్ దీనిపై పారదర్శకంగా వ్యవహరించడం లేదు. దేశంలో, రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న దేశం ఇటీవల మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించింది. దీనివల్ల లబ్ధి పొందింది బిజెపి మాత్రమే. ఈ అంశాల్లో కొన్ని స్థానికమైనవి, మరికొన్ని బిజెపి, ప్రతిపక్షం మధ్య గల సామర్థ్య అంతరం భారీగా వుండడానికి సంబంధించినవి. మరికొన్ని ఎన్నికల కమిషన్ కోర్టులో వున్నవి. ఎన్నికల సమగ్రతకు సంబంధించిన వాస్తవిక అంశాలపై ప్రతిపక్షం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం వుంది. అంతేకానీ ఇ.వి.ఎం లపై భయాలు ఈ వాస్తవిక అంశాలను మరుగుపరిచేవిగా వుండకూడదు.

# కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?

హైదరాబాద్, డిసెంబర్ 21 : సిఎం రేవంత్ రెడ్డి కేటీఆర్– హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీశ్ రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరిపిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోంది.. ఏడాది క్రితం వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు అష్టకష్టాలను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఆ తర్వాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు.. వరుస ఎదురుదెబ్బలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు కేసులు, విచారణలు కూడా విరుచుకుపడుతున్నాయి. గులాబీ బాస్ కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న కారు స్టీరింగ్‌ను కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకున్నారు. ఇంతలో ఈ–కారు రేస్ కేసు స్పీడ్ బ్రేకర్‌లా అడ్డొచ్చిపడింది. ఈ–కారు రేసును మించిన వేగంతో కేసు దర్యాప్తు మొదలైంది.. కేటీఆర్‌ను ఎ–1 గా చేర్చి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది ఏసీబీ. మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగి వివరాలు ఇవ్వాలంటూ ఏసీబీకి లేఖ పంపించింది. ఈ పరిణామాలు చూస్తుంటే.. ఏ క్షణంలోనైనా కేటీఆర్ అరెస్ట్ కావచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఓ వైపు ఈ–కారు రేస్ కేసు రైజింగ్‌లో ఉన్న టైమ్‌లో హఠాత్తుగా ఔటర్‌రింగ్ రోడ్డు లీజు టెండర్ల అంశం తెరపైకి రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఔటర్ రింగ్ రోడ్డును గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 7వేల కోట్ల





రూపాయలకు ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఇది ఎక్కడికీ దారితీస్తోందోనన్న చర్చ జరుగుతోంది. ఒ.ఆర్.ఆర్ లీజ్ టెండర్లపై విచారణ జరిపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి పదే పదే హరీశ్‌రావు పేరును ప్రస్తావించడమే బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది. హరీశ్‌రావు కోరిక మేరకే ఒ.ఆర్.ఆర్ టెండర్లపై సిట్ విచారణ జరిపిస్తామని నొక్కి మరీ చెప్పడం వెనుక రేవంత రెడ్డి ఆంతర్యమేంటనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.. ఓఆర్ఆర్ లీజుపై అభ్యంతరాలుంటే.. రద్దు చేయండని హరీశ్‌రావు కామెంట్ చేస్తే.. హరీశ్‌రావు కోరిక మేరకు విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంలో ఏదో స్టాటజ్రీ ఉందనే అనుమానాలు బీఆర్ఎస్ కేడర్‌ను వెంటాడుతున్నాయి. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యల్ని రాజకీయ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయట. తెలంగాణలో కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తామని.. కేసీఆర్‌ను రాజకీయంగా మర్చిపోయేలా చేస్తామని రేవంత్ రెడ్డి చాలాసార్లు అన్నారు. హరీశ్‌రావును వాడుకొనే కేటీఆర్‌కు చెక్ పెడతామని హింట్ కూడా ఇచ్చారు. ఇప్పుడు హరీశ్‌రావు కోరిక మేరకే అని అనడంతో.. అప్పటి రేవంత్ మాటల్ని రివైండ్ చేసుకుంటున్నారట. చెప్పినట్టే.. హరీశ్‌రావును వాడుకొని రేవంత్ తన పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారనే చర్చ ఊపందుకుంది. బావ–బావమరుదులకు మధ్య మనస్పర్థలు సృష్టించే రాజకీయ చదరంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ టెండర్లు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో జరిగాయి. అప్పుడు కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. కాబట్టి ఒ.ఆర్.ఆర్ టెండర్ల తీగ లాగితే.. అది మళ్లీ కేటీఆర్‌కే ఉచ్చులా బిగుసుకునేలా చేస్తుందని టాక్.

# పాక్ కంటే బంగ్లాలోనే హిందువులపై ఎక్కువ హింస

హైదరాబాద్, డిసెంబర్ 21 : బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో హిందువులు, మైనారిటీ వర్గాలపై ఇటీవల దాడులు పెరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత వీటి సంఖ్య భారీగా చోటు చేసుకుంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి ఈ ఒక్క ఏడాదిలోనే 2200 కేసులు నమోదైనట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది. పాకిస్థాన్ లోనూ ఈ ఏడాది 112 కేసులు రికార్డయ్యాయని రాజ్యసభకు సమాచారం ఇచ్చింది. 'హింసాత్మక ఘటనలను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై మన ఆందోళనను బంగ్లా ప్రభుత్వానికి వ్యక్తం చేశాం. హిందువులు, ఇతర మైనారిటీలకు భద్రత కల్పించేందుకు బంగ్లాదేశ్ అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుందని ఆశిస్తున్నాం' అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. దౌత్యమార్గాల ద్వారా ఆయా ప్రభుత్వాలతో తమ ఆందోళన తెలియజేశామని.. ఇటీవల బంగ్లాలో పర్యటించిన విదేశాంగ కార్యదర్శి కూడా ఇదే విషయాన్ని ఉద్ఘాటించారని పేర్కొంది. అటు మతపరమైన హింస, మైనారిటీ వర్గాలపై దాడులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌కు కూడా విజ్ఞప్తి చేసినట్లు భారత విదేశాంగ వెల్లడించింది. అక్కడి మైనారిటీలపై జరుగుతున్న దారుణాల గురించి అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ తీరును ఎండగడుతూనే ఉన్నామని తెలిపింది.




విదేశాంగ నివేదిక ప్రకారం.. హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి బంగ్లాదేశ్‌లో 2022లో 47, 2023లో 302కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 8నాటికి ఏకంగా 2200 కేసులు రికార్డయ్యాయి. పాకిస్థాన్‌లో 2022లో 241 కేసులు, 2023లో 103, 2024లో 112 ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు దేశాలు మినహా మరే పొరుగు దేశంలో హిందువులపై హింసాత్మక దాడులు నమోదు కాలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు భారత్‌లోని కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలంటూ బంగ్లాదేశ్‌లో కొందరు చేస్తున్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. పొరుగుదేశ ప్రజలు, అక్కడి తాత్కాలిక ప్రభుత్వంతో సంబంధాలను పెంపొందించుకు నేందుకు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. బంగ్లా వైపు నుంచి ఈ తరహా చర్యలు నిరాశ కలిగిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది.

# అసెంబ్లీ లో పుష్ప వివాదం

## - సిఎం రేవంత్ ఫైర్!

హైదరాబాద్, డిసెంబర్ 21 : 'పుష్ప–2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి కేసుకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. ఈ విషయంలో విమర్శలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఒక చర్చా వేదికలో దీటుగా సమాధానం చెప్పారు. తాజాగా అసెంబ్లీలో సైతం ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వం ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ కోరగా.. ముఖ్యమంత్రి కొంచెం సుదీర్ఘంగానే మాట్లాడారు. ఈ కేసు విషయం పై ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఏమన్నారంటే..“సంధ్య థియేటర్ ఘటన అసెంబ్లీలో చర్చకు వస్తుందని అనుకోలేదు. సభ్యులు ఈ విషయంపై ప్రస్తావించారు కాబట్టి నేను స్పందించాల్సి వస్తోంది. ఈ వ్యవహారం ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నందు వల్ల పెద్దగా మాట్లాడకూడదు. ఇలా చేస్తే దర్యాప్తు అధికారి ఇబ్బందుల్లో పడతారు. డిసెంబరు 2న చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో సంధ్య థియేటర్ యాజమాన్యం దరఖాస్తు చేసింది. ఈ నెల 4న 'పుష్ప–2' సినిమా ప్రదర్శనకు హీరో హీరోయిన్లు, మరికొందరు థియేటర్‌కు వస్తున్నారని, బందోబస్తు కావాలని అడిగారు. మరుసటి రోజు పోలీసులు థియేటర్‌కు లిఖిత పూర్వక సమాధానం పంపారు. సంధ్య థియేటర్ పరిసరాల్లో రెస్టారెంట్లు, ఇతర థియేటర్లు ఉన్నాయి. సెలబ్రెటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమవుతుంది. కాబట్టి సెక్యూరిటీ ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు. హీరో హీరోయిన్లు ఎవరైనా వస్తే థియేటర్‌కు అనుమతి ఇవ్వొద్దని.. దరఖాస్తును తిరస్కరిస్తున్నామని చెప్పారు. అయినా సరే ప్రిమియర్ షోకు అల్లు అర్జున్ వచ్చారు. నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదో లేదో నాకు తెలియదు. కానీ క్రాస్ రోడ్డు నుంచి కారులో రూఫ్ టాప్ మీదికి ఎక్కి చేతులు ఊపుతో సంధ్య థియేటర్‌కు చేరుకున్నారు. అప్పుడు హీరోను చూడాలని అభిమానులు థియేటర్ నుంచి తోసుకుంటూ బయటికి వచ్చారు. హీరో కారును లోపలికి పంపించేందుకు గేటు తెరవగా.. వందల మంది అభిమానులు లోపలికి వచ్చే ప్రయత్నం చేశారు. అప్పుడే తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కొడుక్కి బ్రెయిన్ డ్యామేజ్ అయింది. చికిత్స జరుగుతోంది. ఆ సమయంలో పరిస్థితి అదుపు దాటుతోందని, వెళ్లిపోవాలని అల్లు అర్జున్‌కు పోలీసులు చెప్పాలని ప్రయత్నించారు. కానీ అతను మాత్రం సినిమా చూసే వెళ్తానని అన్నట్లు సిటీ కమిషనర్ నాతో చెప్పారు. ఎలాగోలా పోలీసులు బలవంతంగా అతణ్ని అక్కడి నుంచి పంపించాలని చూస్తే.. మరోసారి రూఫ్ టాప్ ద్వారా చేతులు ఊపుతూ వెళ్లారు. మహిళ చనిపోయింది, ఆమె కొడ్కు పరిస్థితి విషమంగా ఉందని తెలిసీ అదే పద్ధతి కొనసాగించారు” అని ముఖ్యమంత్రి వివరించారు.

# టెక్నాలజీ బంధాలను దూరం చేస్తోందా?

హైదరాబాద్, డిసెంబర్ 21 : టెక్నాలజీ బంధాలను బలోపేతం చేస్తోందా, మనుషులను దూరం చేస్తోందా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఆధునిక టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలో పెట్టేస్తోంది. కానీ, మన చిన్న ప్రపంచాన్ని మాత్రం కొన్ని మైళ్ల దూరానికి తీసుకుపోతోంది. మునపటి తరానికి ప్రస్తుత తరానికి ఆలోచనలు, ఆచరణలో చాలా తేడా వుంది. దీనికి ప్రధాన కారణం టెక్నాలజీ అని చెప్పవచ్చు. తరానికి తరానికి మధ్య ఈ తేడా ఉండటం సహజమే కానీ. కానీ ఈ సహస్రాబ్ది జనరేషన్ స్పీడ్ మామూలుగా లేదు. పాతిక, ముప్పయ్ ఏళ్ల క్రితం మొబైల్ ఫోన్లు లేవు, స్కూలు, కాలేజీ నుంచి ఇంటికి వచ్చి అమ్మా నాన్నలతోనే గడిపేవారు. ఇప్పటిలా ఇంట్లో వేర్వేరు గదులు లేవు. హాల్‌లోనే చదువులు ఉండేవి. పిల్లలు రహస్యంగా ఏ పని చేయాలన్నా కష్టంగానే ఉండేది. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు ఓ కంట కనిపెట్టేవారు. పిల్లలు తల్లిదండ్రుల మాటకు చాలా విలువ ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు, 13, 14 ఏళ్లకే పిల్లల చేతికి మొబైల్ ఫోన్ వస్తోంది. స్కూలులో పాఠాలు నేర్చుకోవడానికి, రీసెర్చ్‌కి మొబైల్ ఫోన్ లేకపోతే ఎలా అని అడగడంతో, తోటి పిల్లల దగ్గర ఎక్కడ తక్కువైపోతారో, చదువులో ఎక్కడ వెనకబడిపోతారో అనే భయంతో తల్లిదండ్రులు పిల్లల చేతిలో స్మార్ట్ ఫోన్ పెట్టక తప్పట్లేదు. మొబైల్ చేతిలోకొచ్చాక వాళ్ల స్నేహాలు ఎవరితో ఎలా ఉంటున్నాయో అంచనా వేయలేరు.సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లలను మోసం చేయడం, అపరిచితులతో స్నేహాలు, డేటింగ్ ఇవన్నీ మొబైల్ ఫోన్ల వల్ల పెరుగుతున్నాయి. టెక్నాలజీ చేతుల్లోకి రాగానే, ప్రపంచం చేతుల్లోకి వచ్చేసింది. గత తరంలో పిల్లలు తమకు తెలియని విషయాల గురించి పెద్దవాళ్లను ప్రశ్నలు అడిగేవారు. ఇప్పుడు గూగుల్ తల్లిని అడుగుతున్నారు. ఫోన్లు, టీవీలు పిల్లలకు ఫ్రెండ్స్‌గా మారిపోయాయి. ఇంటికి చుట్టాలు, స్నేహితులు వస్తే, వాళ్లతో గడపడానికి, కనీసం ఐదు నిమిషాలు పలకరించేందుకు కూడా ఈ తరం పిల్లలకు ఓపిక ఉండటం లేదు. అవతలి వ్యక్తులు మాట్లాడుతుంటే, వీళ్లు ఫోన్లు చూసుకుంటూ, ఇంటికొచ్చిన వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది పేరెంట్స్ పెంపకం తప్పో, టెక్నాలజీ తప్పో అర్థం కాని పరిస్థితి. ఇక, ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసే సంస్కృతి ఎప్పుడో పోయింది. దీంతో, కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. డబ్బులు కావాలంటే మాత్రం ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడతారు. ప్రతి బంధాన్నీ ఓ డీల్‌లా చూడటం అలవాటైపోయింది. మానవ సంబంధాలు



యాంత్రికంగా మారిపోయాయి. అసాధారణ ప్రవర్తనను ఈ జనరేషన్ సాధారణం చేశారు. ఐతే, ఈ తరం వారు దీర్ఘ కాలంలో ఒత్తిడికి, అసహనానికి లోనయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్షణకాలపు ఆకర్షణలో ఏర్పడే పరిచయాలకు శాశ్వతత్వం ఉండదు. ఆన్‌లైన్ చాట్‌లు, కొన్ని రోజులు గడిపిన తర్వాత గొడవలు సాధారణం అయ్యాయి. సైబర్ సైకాలజీ, బిహేవియర్ అండ్ సోషల్ నెట్ వర్కింగ్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో ఆన్‌లైన్‌లో కలిసిన జంటల సంబంధాలు ఆఫ్‌లైన్‌లో కలిసిన వారి కంటే భిన్నంగా ఎలా ఉంటాయనే అంశాలను పరిశీలించింది.ఈ అధ్యయనంలో ఆన్‌లైన్ డేటింగ్‌లో ఏర్పడే సంబంధాలు విఫలమవుతాయని, బలహీనంగా ఉంటాయని చెప్పడం తప్పు అని అధ్యయనకారులు పేర్కొన్నారు. నేటి యువత సంబంధాలను ఏర్పరచుకోవడంలో, నిర్వహించడంలో టెక్నాలజీ కీలకమైన మార్పులు తీసుకువచ్చింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫారాలు వాట్సాప్, సిగ్నల్ లాంటి మెసేజింగ్ అప్లికేషన్లు తక్షణ కనెక్టివిటీని అందిస్తున్నాయి. దూరంతో సంబంధం లేకుండా సులువుగా కమ్యూనికేట్ చేయడానికి, కొత్త స్నేహాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతున్నాయి.మరోవైపు ఈ కనెక్టివిటీని అధికంగా ఉపయోగించడం నిజమైన బంధాలకు ఆటంకంగా మారవచ్చు. ఒంటరితనం, అసంతృప్తికి కారణం కావచ్చు. మితిమీరిన స్క్రీన్ టైం వంటి అంశాలు ముఖాముఖి సంబంధాలను తగ్గిస్తాయి. దీనివల్ల సోషల్ స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్ మందగించవచ్చు. కాబట్టి, టెక్నాలజీని బ్యాలెన్స్‌గా వాడుకోవాలని యువత గుర్తించాలని అంటున్నారు సైకాలజిస్టులు.

# నాడు ధరణి నేడు భూ భారతి

## • అన్యాక్రాంతం భూమి భూ భారతి తెస్తుందా..?

**ధర్మారం. డిసెంబర్.21 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మొదటిసారి అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్ ను తెచ్చి భూములకు రక్షణగా డిజిటల్ సర్వే నిర్వహించి ఎక్కడ భూ అన్యాక్రాంతం జరగకుండా ఉంటుందని గత ప్రభుత్వం ధరణి తెచ్చిందిన విషయం తెలిసిందే కానీ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం ఆపలేక పోయారు అనేది ఎంత నిజమో అందరికీ తెలిసిందే ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె భూ సమస్యలు లేకుండా ధరణి పేరు మారుస్తామని ఇచ్చిన మాటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ భూ భారతి తెచ్చారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి ద్వారా భూ అన్యాక్రాంతం



అయిన అసైన్డ్ భూములు నేటి భూ భారతి లోకి వస్తుందా..! ఇప్పటివరకు జరిగిన ప్రభుత్వ భూములు ఆక్రమించి అన్యాక్రాంతం చేసిన భూమిని మరియు అక్రమ పట్టదారులను తొలగించి ప్రభుత్వ భూమిని భూ భారతి లోకి తెస్తారా లేదా ఇలా అనేక ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వం హయములో ఇంచు భూమి పోకుండా డిజిటల్ సర్వే నిర్వహించి పూర్తి వివరాలు ధరణి లో ఉంటాయి అన్నారు. కొందరు.కొన్ని గ్రామాలలో ఒక్క ఇంచు ప్రభుత్వ భూమి లేకుండా కబ్జా చేసిన పేరు గత ప్రభుత్వానికి కింది స్థాయి లీడర్లు తెచ్చిపెట్టారన్నది ఎంతా నిజమో అందరికీ తెలిసిందే ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ భారతి తెచ్చింది, ప్రభుత్వం పేద రైతులకు అండగా ఉండి భూములను కాపాడుతాము అంటున్నారు. కింది స్థాయి లీడర్లు మునుముందు ప్రభుత్వానికి ఎలాంటి పేరు తేస్తారో చూడాలి మరి..

# ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు

**కూకట్ పల్లి డిసెంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవసత్తు మరణించిన జనసేన పార్టీకి చెందిన నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం జన సైనికుడు గంగాపురం వెంకటేష్, రంగారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంకి చెందిన మహతి శ్రీనివాస్, మెహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గంకి చెందిన కె. పవన్ కుమార్ కుటుంబాలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువైన భీమా చెక్కులను తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారాం రాజలింగం, కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ల చేతుల మీదుగా బీమా చెక్కులను అందించారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళా విభాగం చైర్మన్



మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ పొన్నూరు శిరీష, వైస్ ప్రెసిడెంట్ నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఖిత, వైరా ఇంచార్జ్ ఎమ్మెల్యే కంటెసెంట్ సంపత్ నాయక్ మునుగోడు ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, హుజూర్నగర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు శివారెడ్డి, కిరణ్, కొల్లా శంకర్, ముకుంద, గ్రేటర్ లోని నాయకులు జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...

## - ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నాం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, డిసెంబర్21(ది క్రైమ్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులను ఆదుకుంటున్నామని అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో ఊరట లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుడా కార్యాలయంలో లబ్దిదారులకు నరేందర్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వంతు కర్తవ్యంగా అర్హులైన వారికి లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నామని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఏదో విధంగా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న వారిలో ఎం.మల్లమ్మ, కోయెడ



దేవయ్య, కె.పోచయ్య, జాగిరి తిరుపతి, బక్క శాంతమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, అస్తపురం తిరుమల, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను అభినందించిన లక్నో అధ్యయన బృందం

**ధర్మారం. డిసెంబర్.21 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం రోజున లక్నో నుండి వచ్చిన అధ్యయన బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం లోని సభ్యులు ప్రవీణ్ యాదవ్, అత్తర్ సలీమ్ లు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతుల విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం లో చదవటం, రాయటం, గణితంలో చతుర్విద ప్రక్రియల్లో ఎఫ్ ఎల్ ఎన్ కు అనుగుణంగా ఆశించిన సామర్థ్యలను పరిశీలించగా విద్యార్థిలందరూ అట్టి సామార్థ్యలను సాధించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులను, ఉపాధ్యాయులను లక్నో అధ్యయన బృందం సభ్యులు ప్రసంశించినారు. పాఠశాలలో ప్రతీ విద్యార్థి అన్ని సామర్థ్యలను చేరుకోవటంలో ఉపాధ్యాయులు అభినందనీయులని పేర్కొన్నారు. అలాగే పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాల్గొని ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు వివరించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ని సందర్శించి ఫుడ్ ఫెస్టివల్ విజయవంతంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీమోహనాచార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, ఏ ఏ పి సి చైర్ పర్సన్ తాళ్ళ ప్రమీల,మండల విద్యాధికారిణి ఫినుమల్ల ఛాయాదేవి, అకాడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ పి ఎమ్ షేక్, జిల్లా రిసోర్సు పర్సన్ శ్రీకాంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాము



**ధర్మపురి డిసెంబర్ 21, (ది క్రైమ్ న్యూస్):** ఫుడ్ ఫెస్టివల్ ను జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి రాము ప్రారంభించారు. తెలంగాణ ఆహారోత్సవంలో భాగంగా శనివారం ధర్మపురి లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాము అనంతరం ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులను చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. వారికోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాలని అదేవిధంగా విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాలకు వంద శాతం ఫలితాలను సాధించాలని మార్గ నిర్దేశనం చేశారు. పాఠశాలలో విద్యార్థులు స్వయంగా వండి తీసుకొచ్చిన ఆహార పదార్థాలను రుచి చూసి తల్లిదండ్రులు తమ పిల్లలకు సమతుల ఆహారాన్ని అందించాలని అప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, మండల విద్యాధికారి సీతాలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ ,బీసీ హాస్టల్‌ను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**ధర్మపురి డిసెంబర్ 21, (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీ, బీసీ హాస్టల్ ను ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ పర్యవేక్షించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్ లో కమిషనర్ కే. శ్రీనివాస్ పర్యవేక్షించడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా కామన్ డైట్ ప్లాన్ రోజు వారి భోజన వసతులు, సమతుల్యమైన ఆహారం, మరియు పోషక ఆహారం పైన విషయాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో మరియు స్టోరేజ్ గదిలో అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్, మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

# ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



**ధర్మపురి డిసెంబర్ 21, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని పాఠశాలల్లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలం లోని రాజారం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం వేళలో భారత జాతీయ గణిత శాస్త్ర పితా మహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకోని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గణిత శాస్త్రనికి సంబందించిన క్విజ్ పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతుల వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాధు శ్రీకాంత్, ఉపాధ్యాయ సిబ్బంది బండారి సతీష్ కుమార్, చుంచు కాల శ్వేత రాణి, చల్ల కృష్ణ లతో పాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెంజర్ల ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ ఆహారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో పాటు ఉపాధ్యాయులు తీసుకువచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించి పదార్థం పేరు దాని తయారీ విధానంతో పాటు పౌష్టికాహార విలువలు, స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను పిల్లలకు అలవాటు చేయడం వల్ల ఏఏ ఆహార పదార్థాలలో ఎటువంటి పోషకాలు ఉంటాయో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలియజేశారు.అనంతరం ఆహర పదార్థాలు తీసుకొచ్చిన పిల్లలను, తల్లిదండ్రులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు పద్మజ, మనోజ్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు పల్లవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి..!

**- ఇచ్చిన మాట కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవాలి - లేదంటే రేవంత్ సర్కార్‌కు చావు డప్పు మోగించుడే..**
**- లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల కావాతు విజయవంతం చేయాలి - ఎం. ఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు సంసిద్ధంగా ఉన్నామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఆచరణలో హామీని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎం ఎస్ పి కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 27 నుండి వచ్చేనెల 27 వరకు నిర్వహిస్తున్న కళా నాయకుల కవాతు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతుతో విజయవంతం చేయాలని కోరారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపారని కేవలం ఎస్సీలల్లో ఒక కులం మాత్రమే వ్యతిరేకం వ్యక్తం చేస్తుందన్నారు.ఓ వ్యతిరేక వర్గానికి సంబంధించిన నాయకుడు మాటలు విని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు పై నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




ఇచ్చిన మాటకు కట్టుబడి సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ రిజర్వేషన్ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తమ పోరాటం హక్కులు సాధించేవరకు కొనసాగుతుందని వెల్లడించారు. ఒకవేళ ఎస్సీ వర్గీకరణములు పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పితే మాదిగలంతా రేవంత్ రెడ్డికి చావు డబ్బు వినిపించడమేనన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాట తప్పితే మాదిగల ఆగ్రహాన్ని రేవంత్ సర్కార్ ఎదురుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లో క్రియాశీలక మంత్రిగా వ్యవహరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కూడ ఎస్సీ వర్గీకరణ అమలులో ముఖ్య భూమిక పోషించి ఎస్సీ వర్గీకరణ ఆచరణలో అమలు చేసే విధంగా వ్యవహారించాలని కోరారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో.. ఎం. ఆర్. పీ. ఎస్ మండల అధ్యక్షులు కుక్క రవీందర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**హుజురాబాద్ డిసెంబర్ 21 (ది క్రైమ్ న్యూస్):** తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిలా సీబీఎస్ఈ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు గణిత శాస్త్రం పై ఉన్న మక్కువతో గణిత నమూనాలను రూపొందించారు. వీటి పనితీరును ఉపయోగాలను తోటి విద్యార్థులకు వివరించి గణిత శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తు చేశారు. " జాతీయ గణిత దినోత్సవ" సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలను ఏకశిల విద్యాసంస్థల అధినేత గౌరు తిరుపతి రెడ్డి ప్రారంభించారు. రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత నమూనాలు ప్రదర్శనలో వాటిని పరిశీలించి వాటిలో ఇమిడి ఉన్న సూత్రాలను చిన్నారులు ప్రశ్నిస్తున్న తీరు అందరినీ ఆలోచింపజేశాయి. విద్యార్థులు రూపొందించిన గణిత నమూనాలను అభినందిస్తూ గణితశాస్త్రంపై రామానుజన్ కు ఉన్న ఆసక్తిని జ్ఞానాన్ని ప్రశంసిస్తూ విద్యార్థులు ఇలాంటి స్ఫూర్తిని కలిగి ఉండాలని తెలియజేస్తూ ప్రదర్శనలో విద్యార్థులలో దాగివున్న శాస్త్రీయ నైపుణ్యాలను వెలికి తీశాయని తెలుపుతూ పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయుల అందరినీ అభినందించారు. ఉత్తమ గణిత నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేష్, స్టాఫ్ ఇంచార్జ్ శరత్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## - ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్

**భూపాలపల్లి (ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ - 21** శనివారం రోజున కాటారం మండలంలోని పత్రిక విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశం లో భారత రాజ్యాంగం రాసినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా యావత్ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ప్రపంచ దేశాలకు దిక్సూచి లాగా రాజ్యాంగ రచన చేసి మన భారత దేశ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర సామ్యవాద సెక్యులర్ దేశంగా భారతదేశం ఉండాలని రాజ్యాంగ రచన చేస్తే నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ పేరును పదేపదే అనడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని అన్నారు. అదే దేవుని పేరు తలిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తుందని, దేశంలో మత చాందసవాదులు, మనుధర్మ శాస్త్ర వాదులు మాట్లాడే మాటలు



మాట్లాడి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ ను అవమానించడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అమిత్ షా ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగ పీఠికను అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్టేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా ను వెంటనే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు బిజెపి పార్టీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ప్రతి ఒక్కరు ఖండించాలని, భారత రాజ్యాంగాన్ని మరియు దేశ ప్రజలను, మనువాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పీక కిరణ్ అన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## - అంబేద్కర్ అవార్డు గ్రహీత ఇరుగు రాళ్ల శ్రీనివాస్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:-** పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు గ్రహీత సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కేంద్ర కమిటీ సభ్యుడు కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగు రాళ్ల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ శాంతి భద్రతులకు విఘాతం కలిగించే విధంగా ప్రసంగించినందుకు వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ పై ఎటువంటి కామెంట్లు చేసిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని ఎంపీ పదవికి రాజీనామా చేయాలని లేనిపక్షంలో అంబేద్కర్ వాదుల కోపాగ్నికి బలి అయితావు అని హెచ్చరించారు..



# సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబరు 21:** సింగరేణి సంస్థ కు జాతీయస్థాయి లో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్, సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్, సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్, ఎండి ఎన్ ఎన్ బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.

# చెరువులు కబ్జా చేస్తే చర్యలు తప్పవు: ఆర్డిఓ మహేశ్వర్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామ శివారులోని చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైందని ప్రజావాణిలో ఫిర్యాదు రావడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం మేరకు ఆర్డిఓ మహేశ్వర్, స్థానిక తహసిల్దార్ బండి రాజేశ్వరితో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి చెరువు భూమికి హద్దులు నిర్ణించి కందకం వేయించారు. ప్రభుత్వానికి సంబంధించిన చెరువులను ఎవరైనా కబ్జా చేస్తే చర్యలు తప్పవని ఆర్డిఓ మహేశ్వర్ హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** కమాన్ పూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఎంఈఓ విజయకుమార్ శనివారం ప్రారంభించారు.కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలయందు శనివారం తల్లిదండ్రుల సమావేశం, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా పాఠశాల లోని విద్యార్థులు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తామే ఇంటి వద్ద స్వయంగా తయారు చేసి, పాఠశాలలో ఏర్పాటు చేసిన, స్టాల్స్‌లో ప్రదర్శన గావించారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి విజయ్ కుమార్ ప్రారంభించారు. పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి వచ్చినవిద్యార్థుల, తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రదర్శించిన.ఫుడ్ ఫెస్టివల్‌ని సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వంటకాలను, రుచి చూసి అవి ఎలా తయారు చేసారో, దానిలో గల పోషక విలువల గురించి అడిగి తెలుసుకున్నారు. భారతీయ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో గణిత దినోత్సవము ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగోలిలో భాగంగా గణిత ఫార్ములా విలువలు తెలిసేలా ముగ్గులు వేశారు. వీటితో పాటు సూడోకు, క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. వీటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గణిత ఉపాధ్యాయులు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, గణిత ఉపాధ్యాయురాలు సరళ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి శరీర దానం..!

## - నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు - సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న కుటుంబం

## - గౌరవంగా స్వీకరించిన సిమ్స్ అనాటమీ విభాగం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** నేత్రాదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడంతోపాటు వైద్య కళాశాలకు శనివారం సింగరేణి మాజీ కార్మికుని మృతదేహాన్ని దానం చేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకొని స్ఫూర్తిగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మృతుని కుటుంబ సభ్యులు నిలిచారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్(59) అనే మాజీ సింగరేణి కార్మికుడు, అనారోగ్య కారణాలతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భర్తను కోల్పోయిన విషాదంలో ఉన్న సింగరేణి డిస్పెన్సరిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మృతుని భార్య ఏవీ.రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినీషా - అవినాష్, కూతురు అశ్విని సమాజహితం కోసం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి... సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మృతుని నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో సేకరించి, నేత్రాలను హైదరాబాద్ కు తరలించారు. అలాగే వైద్య విద్య పరిశోధనకు దోహదపడాలని మెహన్ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు, రామగుండం సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు, ఇద్దరికి చూపునిచ్చి ఆయన చూపును సజీవంగా ఉంచారని, అలాగే వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన విషాదంలో కూడా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయమన్నారు. పార్థివ దేహాన్ని స్వీకరించిన అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్పన, టెక్నీషియన్లు లక్ష్మణ్ కుమార్, సిద్ధార్థ, తిరుపతితోపాటు కాలేజీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, యోగేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరములు, పట్టణ కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, మృతుని బంధువులు అవినాష్, శ్రీనివాసులు, ద్వరకనాథ్, కోటేశ్, మున్నా, లెనిన్ తదితరులు పాల్గొన్నారు. నేత్రాదానం, దేహాదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేర్గు భిష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

# ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం సెంటినరీ కాలని, 8 ఇంక్లైన్ కాలనీలో నివసిస్తున్న రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఉద్యోగుల గృహాలను ఉత్తమ పర్యావరణహిత గృహాల ఎంపిక కమిటీ సందర్శించింది. ఈ పోటీల కోసం ముందుగా నమోదు చేసుకున్న గృహాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీ కన్వీనర్ గుంజపడుగు రఘుపతి మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా పర్యావరణ పరిరక్షణ పట్ల ఉద్యోగుల కుటుంబాల్లో మరింత అవగాహన పెంచేందుకు ఈ పోటీలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో భాగంగా ఇంటి ఆవరణలో మొక్కలను పెంచడం, గృహాలను శుభ్రంగా ఉంచడం, విద్యుత్తును పొదుపుగా వాడటం, నీటిని సద్వినియోగం చేసుకోవడం, ఇంటిని అందంగా తీర్చిదిద్దడం లాంటి అంశాల ఆధారంగా ఉత్తమ గృహాలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన గృహాల ఉద్యోగులకు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డిపిఎం గుర్రం శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

## - మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలి

## - సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.

## - వైరా రింగ్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ.




**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** భారత పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షాకు కేంద్ర హెూంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని అమిత్ షా ఖబడ్దార్, అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై తిరస్కార స్వరంతో వ్యంగ్యంగా అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందని, బీజేపీ మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, పార్లమెంటు ప్రతిష్టను, రాజ్యాంగ విలువలను అగౌరపరిచే విదంగా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా వాక్యాలు అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అనగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని, మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, గుమ్మా నర్సింహారావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంభ, షేక్ మజీద్ బి, షేక్ రేహానా, నర్వనేని ఆదిలక్ష్మి, షేక్ నాగుల్ పాషా, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, మోడా శారాబంది, మాడపాటి మల్లికార్జున్, ఎస్.డి పాషా, యనమద్ది రామకృష్ణ, ఓర్పు సీతారాములు, అమరనేని కృష్ణ, నక్కా రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గోన్నారు




# పేరపల్లిలో కుటుంబ దత్తత కార్యక్రమం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** కమాన్ పూర్ మండలం పేరా పల్లి గ్రామంలో సింగరేణి మెడికల్ సైన్స్ కాలేజీ విద్యార్థులు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రామగుండం ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆదేశానుసారం 150 మంది వైద్య విద్యార్థులు ప్రతి వైద్య విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని మూడు సంవత్సరాల పాటు వారికి వైద్య సేవలు అందిస్తూ వైద్య సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు ఆరోగ్య సమస్యలు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య రాసన్, ప్రేమలత నాగరాజు, ఏఎన్ఎం బాల భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పరిశీలన





**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా బోనకల్లు మండలపరిధిలోని రావినూతల, పెదబీరవల్లి గ్రామ పంచాయతీ లను జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఎస్. ఏ.పి అశాలత శనివారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను పరిశీలించారు.. సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు త్వరగా సర్వే పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రావినూతల పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పెద్ద బీరవల్లి పంచాయతీ కార్యదర్శి టి.రాము, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## - మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తాం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను మంథని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు చలో హైదరాబాదుకు వెళుతున్న మున్సిపల్ కార్మికులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో కార్మికులపై ఉక్కు పాదం మోపుతుందని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, మల్లేష్, జంపయ్య, అశోక్, సమ్మయ్య, దేవేందర్, రాజేందర్ ,భాగ్య, సుక్కమ్మలు, ఉన్నారు.

# నేడు వైరా ఎమ్మెల్యే పర్యటన



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆదివారం పర్యటన వివరాలు ఇలా వున్నాయి.. ఉదయం:- 9 గంటలకు, చక్రసిద్ధ్ లో చికిత్స, గుండేపూడి గ్రామం నందు. ఉచిత సిద్ద వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఉదయం:- 11గంటలకు, ఆర్కే ఫంక్షన్ హాల్ జూలూరుపాడు నందు సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొంటారు.. మధ్యాహ్నం 2 గంటలకు, వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కు సంబంధించి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు..

# కమీషనరేట్‌లో మొదటి అంతర్జాతీయ ధ్యానం దినోత్సవ కార్యక్రమం

## • ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి పోలీస్ కమీషనర్ ఏం శ్రీనివాస్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ హాజరై అధికారులు సిబ్బంది తో కలిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలింటీర్స్ రామ్ మోహన్ బండా ఓం ప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యోగా అనేది మన ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఆధ్యాత్మిక మరియు భౌతిక అభ్యాసం ఈ ఆధునిక కాలంలో ధ్యానం యోగ విశ్వ వ్యాప్తమవుతున్నందుకు సంతోషంగా ఉంది అన్నారు నిత్య ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ విధులలో ప్రతి రోజు ఉంటూ చాలా రకాల ఒత్తిడికి మానసిక శారీరకంగా అలిసిపోతుంటారు ఆరోగ్యం పైన శ్రద్ధ వహించక అనారోగ్యాలకు గురి అవుతుంటారు కావున ధ్యానం ప్రాణాయామం సుదర్శన క్రియ యోగా చాలా ముఖ్యమైనవి ఇవి అన్ని రకాల ఒత్తిడి, బాధలను తొలిగిస్తాయి. ఫలితంగా పని చేస్తున్నప్పుడు మీకు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తాజాగా ఉన్నట్లుగా అనిపిస్తుంది అన్నారు. మన దైనందిన జీవితం ఆనందకరంగా ప్రశాంతంగా మార్చుకోవడానికి యోగా ధ్యానం మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లు ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి ధ్యానం ఏ విధంగా చేయాలి ఎప్పుడు చేయాలి నియమ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఏ ఓ శ్రీనివాస్ ఆర్ఐ లు శ్రీనివాస్ సంపత్ మల్లేశం సూపరింటెండెంట్ ఇంద్రసేన రెడ్డి ఆర్ ఎస్ఐ అనిల్ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలింటీర్స్ రామ్ మోహన్ బండా ఓం ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.




# వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరిఖని ఏసిపి కార్యాలయమును తనిఖీ చేసిన రామగుండం సిపి




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఏసిపి కార్యాలయమును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తనీఖీ చేశారు తనీఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ గారు ఏసీపీ రమేష్ ని అడిగి తెలుసుకొవడంతో పాటు పెండింగ్‌లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు ఈ సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు ముందస్తూ సమాచార సేకరణ అవరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్ నిరంతర పెట్రోలింగ్ తో పాటు ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు ఈ తనీఖీలో పెద్దపల్లి డీసీపీ చేతన గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మంథని సీఐ రాజు తదితరులు పాల్గోన్నారు.



# అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి...

## - అఖిలపక్షం డిమాండ్..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ అమిషాను

వెంటనే మంత్రివర్గం నుండి భద్రపు చేయాలని, ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జాంగిర్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో రామానుజన్ జయంతి వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు గణిత ప్రాజెక్టు వర్క్ చేసుకొని వివిధ గణితంలో ఉన్నటువంటి ఇన్స్ట్రుమెంట్ చేసుకొని రావడం జరిగింది. అనంతరం పాఠశాల లో గణిత బోధన చేస్తున్నటువంటి రాజమణి పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం భూలక్ష్మి,గౌతమి, జేబా ఫౌజియ, చామంతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేసుకున్నారు. సింగరేణి విశ్రాంతి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చర్చించుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఈనెల 29వ తేదీన సెంటినరీ కాలనీలో విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. దీనికి విశ్రాంతి ఉద్యోగులందరూ హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ అసెంబ్లీ కార్యాలయం, హైదరాబాద్ నందు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సీఎం పేసీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు .. వైరా నియోజకవర్గలో పలు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరాలో రైతు సదస్సు బహిరంగ సభలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 100 కోట్లకు ప్రతిపాదనను పంపాలని పేర్కొన్న అట్టి 100 కోట్ల అభివృద్ధి పనుల జాబితాను ముఖ్యమంత్రి కి అందిస్తూ త్వరగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.. మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నందుకు వైరా నియోజకవర్గ ప్రజలతరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐఎన్టియూసి తోనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం సాధ్యం

**- ఉనికి కోసమే కాంట్రాక్ట్ కార్మికులను ఇతర యూనియన్ల పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయి**

**- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆర్జి-త్రీ ఉపాధ్యక్షులు ఉడుత శంకర్ యాదవ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 21:** రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ఐఎన్టియూసి (శ్రీపాద భవన్)ఆఫీసులో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆర్జి-త్రీ ఉపాధ్యక్షులు ఉడుత శంకర్ యాదవ్, ఆర్జి-త్రీ మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, బ్రాండ్ సెక్రెటరీ మల్లూరి మల్లారెడ్డి ల ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద మాట్లాడడం జరిగింది.సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆర్జి-త్రీ ఉపాధ్యక్షులు ఉడుత శంకర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు మొత్తానికే లేరని కాంట్రాక్టు కార్మికులను మోసం చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగిందని అలాగే కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ జీతభత్యాలు కూడా రానున్న నాలుగైదు నెలల్లో జీతాలు పెంచడం జరుగుతుందని చెప్పడం జరిగిందని ఉడుత శంకర్ యాదవ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఐదు నెలల్లో ఎలాగైనా కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచుతారని తెలుసుకొని దీని గమనించిన ఇతర యూనియన్ల పార్టీలు మా ఉనికి ఏడ పోతుంధోనని కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఎలాగైనా ఉనికి కోసమే కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అలాగే నిరసన కార్యక్రమానికి తీసుకెళ్లడం చేస్తున్నారని దీన్ని ఐఎన్టియూసి యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు మాత్రం ఈరోజు వరకు 70% శాతం మంది ఇదివరకే కాంగ్రెస్ ప్రభుత్వంతో ఉంటామని ఐఎన్టియుసి తోనే ఏ పనైనా అవుతాయని కార్మికులు యూనియన్‌లో జాయిన్ అవ్వడం జరిగింది. ఆర్.జి-త్రీ పరిధిలోని ఐఎప్టియూ యూనియన్కి సంబంధించిన నాయకుడు నేను జీతాలు పెంచుతానని కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ పంచాల కృష్ణమూర్తి, .ఓసి-టు సెక్రెటరీ రథం రాజేశం, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పులి శ్రీనివాస్, ఓసి-వన్ ఇంచార్జ్ దాసరి శ్రీకాంత్, దుర్గం శంకర్, బానేష్, నవీన్, సతీష్, గొర్రె మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారం

## సూపర్ కంఫర్ట్‌తో మార్కెట్‌లోకి ఈవీ ఆటో రిలీజ్.. 160 కిలో మీటర్ల మైలేజ్‌తో ఆకట్టుకుంటున్న ఫీచర్లు



ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాల వాడకం గణనీయంగా ఉందనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఈవీ వాహనాలు ఎక్కువగా వ్యక్తిగతంగా వాడుకునేలా రూపొందిస్తున్నారు కానీ రవాణా రంగానికి ఊతమిచ్చేలా ఈవీ వాహనాలు మార్కెట్‌లో రిలీజ్ కావడం లేదు. అయితే ప్రజారవాణాకు ఉపయోగపడే ఆటోల్లో కొన్ని రకాల ఈవీలు అందుబాటులో ఉన్నా మైలేజ్ విషయంలో పెద్దగా ఆకర్షించడం లేదు. ఎందుకంటే చాలా మంది ఆటో డ్రైవర్లు ఇంటి వద్ద చార్జ్ చేసుకుని రోజంతా తిరిగేంత మైలేజ్ వచ్చే ఆటోలు ఉంటే ఈవీ వైపు మళ్లే అవకాశం ఉంది. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ గ్రీవ్స్ ఎల్ట్రా కార్గోతో ద్వారా సరికొత్త ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ పేరుతో రిలీజ్ చేసిన ఈ ఈవీ ఆటోలు కచ్చితంగా ఆటోడ్రైవర్లకు నచ్చుతాయని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రీవ్స్ కంపెనీ రిలీజ్ చేసిన ఈవీ ఆటోల గురించి వివరాలను తెలుసుకుందాం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా గ్రీవ్స్ ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ 9.6 కేడబ్ల్యూ మోటార్, శక్తివంతమైన10.8కేడబ్ల్యూహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో వస్తుంది. అలాగే పట్టణ ప్రయాణాలకు అనువుగా ఉంటుంది. 14-డిగ్రీల గ్రేడబిలిటీ, 49ఎన్ఎం టార్క్, హిల్ హెూల్డ్ అసిస్ట్ వంటి అగ్రశ్రేణి లక్షణాలతో ఈ ఈవీ ఆటో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ ఈవీ రద్దీగా ఉండే నగర వీధుల్లో నావిగేట్ చేయడం ఒక మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఈవీ ఆటో ఐఓటీ సామర్థ్యాలతో కూడిన అత్యాధునిక 6.2 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వస్తుంది. అలాగే వినియోగదారులకు నిజ-సమయ సమాచారంతో పాటు నావిగేషన్‌ను అందిస్తుంది. భద్రత విషయానికి వస్తే ఈ ఈవీ ఆటో మన్నికైన పూర్తి మెటల్ బాడీతో వస్తుంది. అలాగే3సంవత్సరాలవారెంటీతోపాటుఐదుసంవత్సరాలపొడగింపువారెంటీద్వారావినియోగదారులు ఆకట్టుకుంటుంది. ఈఈవీ ఆటో నిర్వహణ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది ఒకే ఛార్జ్‌పై దాదాపు 160 కిలోమీటర్ల ఆకట్టుకునే పరిధితో గ్రీవ్స్ ఎల్ట్రా సిటీ డ్రైవర్లను ఆకర్షిస్తుంది. ఎల్ట్రా సిటీ కచ్చితంగా విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుందని గ్రీవ్స్ ప్రతినిధులు పేర్కొంటున్నారు.ం

## ఓటరన్నా..నీకు ఓటర్ ఐడి కార్డు లేదా? ఇలా చేస్తే సులభంగా మీ ఇంటికొస్తుంది




2024 లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రకటించారు. ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా, ఏప్రిల్ 19 నుంచి ఓటింగ్ ప్రారంభం కానుంది. ఫలితాలు జూన్ 4, 2024న రానున్నాయి. 17వ లోక్‌సభ పదవీకాలం జూన్ 16, 2024తో ముగుస్తుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. మీరు ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఓటరు జాబితాలో మీ పేరు ఉండాలి. లేకుంటే ఎన్నికల్లో ఓటు వేయలేరు. ఇప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ప్రభుత్వ కార్యాలయాల గుమ్మం దాకా తిరగాల్సిన పనిలేదు. ఓటరు కార్డు అవసరమైతే లేదా సవరించినట్లయితే, ప్రక్రియను ఆన్‌లైన్‌లో సులభంగా పూర్తి చేయవచ్చు. దీని కోసం మీరు గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో మీరు మీ పూర్తి సమాచారాన్ని పూరించాలి. అప్పుడు మీ ఇంటి చిరునామాకు కొత్త ఓటరు కార్డు పంపబడుతుంది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయండి ఆన్‌లైన్ ఓటరు ఐడీ కార్డ్‌ని రూపొందించడానికి ఆండ్రాయిడ్, మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఈ యాప్ సహాయంతో ఆన్‌లైన్‌లో ఓటరు గుర్తింపు కార్డు, సవరణలు చేసుకోవచ్చు. ముందుగా మొబైల్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయండి. తర్వాత యాప్‌ను ఓపెన్ చేయండి. ఓటరు నమోదుపై క్లిక్ చేయండి. తర్వాత ఓటరు నమోదుకు కావాల్సిన పేరు, చిరునామా, మొబైల్ నంబర్, ఆధార్ కార్డు నంబర్‌ను నమోదు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయండి. అప్పుడు మిగిలిన ప్రక్రియ బూత్ లెవల్ ఆఫీసర్ ద్వారా తనిఖీ చేయబడుతుంది. ఆ తర్వాత మీ ఇంటికి కొత్త ఓటరు గుర్తింపు కార్డు వస్తుంది. పాత ఓటర్ ఐడీని ఎలా సవరించాలి? ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పాత ఓటరు గుర్తింపు కార్డును కూడా సరిచేసుకోవచ్చు. దాని కోసం ఈ అప్లికేషన్ చివరిలో ఫిర్యాదు, రిజిస్ట్రేషన్ ఆప్షన్ కనిపిస్తుంది. మీరు ఈ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అందులో సరైన సమాచారాన్ని సమర్పించాలి. ఈ సమాచారాన్ని సమర్పించిన తర్వాత, కొద్ది రోజుల్లోనే మీ ఇంటికి కొత్త ఓటర్ ఐడీ కార్డు అందుతుంది. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ముందుగా అది ఎన్నికల సంఘం అధికారిక యాప్ అని నిర్ధారించుకోండి.

## ఎక్కడైనా, ఎప్పుడైనా ఐపీఎల్.. జియో స్పెషల్ రీఛార్జ్ ప్యాక్‌లు

ఐపీఎల్ కొత్త సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2024 సీజన్ మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానుంది. మార్చి 22వ తేదీ నుంచి ఐపీఎల్ ప్రారంభంకానుండడంతో అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఐపీఎల్ మ్యాచ్‌లో జియో ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యూజర్ల కోసం జియో ప్రత్యేక ప్యాక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రయాణంలో ఉన్న సమయంలో లేదా వైఫై అందుబాటులో లేని సమయంలో ఉపయోగపడేలా ఈ ప్లాన్స్‌ను జియో తీసుకొచ్చింది. ఇంతకీ జియో అందిస్తున్న ఈ కొత్త రీఛార్జ్ ప్లాన్స్ ఏంటి.? వాటి పూర్తి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎక్కువ డేటా లభించేలా ఈ ప్లాన్స్‌ను తీసుకొచ్చారు. రూ.667, రూ.444తో యూజర్లకు ఈ ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రూ. 667 తో రీఛార్జ్ చేసుకుంటే 90 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అయితే ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే కేవలం డేటా వోచర్‌లాగా మాత్రమే పనిచేస్తుంది. దీంట్లో వాయిస్ కాలింగ్, ఎసెమ్మెస్ వంటి ప్రయోజనాలేమీ ఉండవు. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోవాలంటే కచ్చితంగా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే మొత్తం 150 జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ పరిమితి లేకుండా డేటాను ఉపయోగించుకోవచ్చు. ఇక ఊ. 444తో రీఛార్జ్ చేసుకుంటే 100 జీబీ డేటా లభిస్తుంది. దీనికి 60 రోజుల వ్యాలిడిటీని అందించారు. ఈ ప్లాన్‌కు కూడా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఇదిలా ఉంటే జియో యాప్‌లో ఐపీఎల్ వీక్షించవచ్చు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ లేని వారు కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించారు. ఇక జియో యూజర్లు మాత్రమే కాకుండా ఇతర టెలికం యూజర్లు సైతం జియో యాప్‌లో మ్యాచ్‌లను వీక్షించవచ్చు.

# రైడ్ కోసం అధిక చార్జీలు వసూలు చేసిన ఉబెర్

## దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన వినియోగదారుల కమిషన్

ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ మన అవసరాలను బాగా తీరుస్తుంది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగం పెరగడంతో వివిధ యాప్స్ ద్వారా ప్రజా రవాణా కూడా పెరిగింది. ఊబర్, ఓలా వంటి యాప్స్ ద్వారా మన ఇంటి వద్ద నుంచే గమ్యస్థానానికి వెళ్లే సౌకర్యాలు పెరిగాయి. అయితే ఒక్కోసారి మనం ప్రయాణించిన దూరం కంటే అధికంగా చార్జీలను చెల్లించాల్సి వస్తుంది. చండీగఢ్‌లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక చిన్న రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ కస్టమర్‌కు పరిహారం మంజూరు చేసింది. ఆగస్టు 6, 2021న కేవలం 8.83 కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 1,334 రైడ్ ఛార్జ్ విధించింది. దీంతో బాధితుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా అశ్వనీ ప్రషార్‌కు రూ. 10,000తో పాటు చట్టపరమైన ఖర్చుల కోసం అదనంగా రూ. 10,000 ఇప్పించారు. ఉబెర్‌పై చర్యల గురించి వివరాలను తెలుసుకుందాం. అశ్వనీ ప్రషార్ తన రైడ్‌కు సంబంధించిన ముందస్తు ఛార్జీలు రూ. 359




చూపించగా అనంతరం అది రూ.1334 చూపించింది. దీంతో అశ్వనీ ప్రషార్ కస్టమర్ చాట్‌లు, ఈ-మెయిల్‌ల ద్వారా సమస్యను పరిష్కరించడానికి అతను ప్రయత్నించినప్పటికీ అతనికి ఎటువంటి పరిష్కారం లభించలేదు. దీంతో అతడు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అయితే ఉబెర్ ఇండియా ఛార్జీల పెంపును సమర్థించింది. పర్యటనలో అనేక రూట్ డివియేషన్స్ దీనికి కారణమని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ ముందస్తు ఛార్జీలు వాస్తవ ఛార్జీల మధ్య వ్యత్యాసం అన్యాయమైన వాణిజ్య పద్ధతిని కలిగి ఉందని వినియోగదారుల కమిషన్ పేర్కొంది. దీంతో వినియోగదారుడు మానసిక క్షోభ, వేధింపులకు పరిహారం పొందే అర్హతను గుర్తించి ప్రషార్‌కు అనుకూలమైన తీర్పు ఇచ్చారు. పారదర్శకతను కొనసాగించడంతో పాటు వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టడం ఉబెర్ వంటి సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత అని కమిషన్ పేర్కొంది. ప్రషార్‌కు పరిహారం చెల్లించడంతో అతని వ్యాజ్య ఖర్చులను భరించడంతోపాటు ఉబెర్ రూ. 10,000 మొత్తాన్ని వినియోగదారుల సంక్షేమ నిధికి జమ చేయాలని ఇది ఆదేశించింది. అడ్వాన్స్ బుకింగ్ సమయంలో అసలు కాంట్రాక్ట్ ఛార్జీల కంటే అదనపు ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి, దీనిని తిరస్కరించాలని తీర్పులో పేర్కొంది. బాధితుడి నష్టపరిహారం అందజేయాలని ఆదేశించింది. ఉబెర్, దాని డ్రైవర్ల మధ్య ఒప్పందాల చిక్కుల గురించి వినియోగదారులకు అంతర్దృష్టి లేదని డ్రైవర్ భాగస్వాములతో ఏవైనా రహస్య ఒప్పందాలు ఉన్నప్పటికీ ఉబెర్ కచ్చితంగా జవాబుదారీగా ఉంటుందని వెల్లడించింది. కోర్టు ఆదేశాలకు మేరకు ఇండియా ప్లాట్‌ఫారమ్‌కు సంబంధించిన విశ్వసనీయత గురించి వినియోగదారులకు భరోసా ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ ఉబెర్ క్రెడిట్స్‌లోని ఛార్జీలో కొంత భాగాన్ని గుడ్‌విల్ కింద వాపసు చేసింది.

## ఆ కంపెనీల్లో పెట్టుబడితో మూడేళ్లల్లోనే నమ్మలేని లాభాలు.. టాప్ సెవెన్ కంపెనీలివే..!

ప్రస్తుత రోజుల్లో డబ్బు సంపాదించడం అనేది ప్రతి ఒక్కరూ చేసే పనే అయినా పెద్ద స్థాయి అవసరాలకు సొమ్ము లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే భవిష్యత్ అవసరాలను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే పెట్టుబడి మార్గం వైపు పయనించే వాడే అప్పులపాలు కాకుండా ఉంటారని నిపుణుల భావన ఈ నేపథ్యంలో చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. అయితే ఇంత క్షీణతలో కూడా కొన్ని కంపెనీల పెట్టుబడిదారులు మాత్రం ఎలాంటి నష్టం లేకుండా లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్ల నుంచి పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఇస్తున్న లార్జ్‌క్యాప్ ఈక్విటీ కంపెనీల గురించి ఓ సారి తెలుసుకుందాం. నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 ఇండెక్స్‌లో ఉన్న నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 23.09 శాతం, రెగ్యులర్ 22.06 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 23,307.26 కోట్లుగా ఉంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్‌లో ఒక భాగం అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 20.29 శాతం, రెగ్యులర్లో 19.57 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 52,186.35 కోట్లుగా ఉన్నాయి. జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్ పీ బీఎస్ఈ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 19.77 శాతం, రెగ్యులర్ ప్లాన్లో 18.74 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 108.19 కోట్లుగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.08 శాతం, రెగ్యులర్ 19.37 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ.



31,859.12 కోట్లుగా ఉన్నాయి. బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్డ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.31 శాతం రాబడిని ఆర్జించింది. రెగ్యులర్‌లో 16.90 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 1,823.14 కోట్లుగా ఉన్నాయి. ఇన్వెస్కో ఇండియా లార్డ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్‌లోని ఇన్వెస్కో ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.12 శాతం, రెగ్యులర్లో 16.44 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 955.75 కోట్లుగా ఉంది. ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 17.63 శాతం, రెగ్యులర్లో 15.85 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ.786.62 కోట్లుగా ఉన్నాయి.

## పేటీఎంలో మన సొమ్ము సురక్షితమేనా..? అనుమానాలకు చెక్ పెట్టాల్సిందే..!

ప్రస్తుత రోజుల్లో భవిష్యత్ అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పెట్టుబడి పెట్టడం పరిపాటిగా మారింది. 2016 నోట్ల రద్దు సమయంలో లైమ్‌లైట్‌లోకి వచ్చిన పేటీఎం ద్వారా కొంత మంది పెట్టుబడిదారులు వివిధ పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టారు. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పెటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది. ఈ ఎఫ్ఏ?క్యూల్లో మన అనుమానాలన్నీ నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి పేటీఎం ఎఫ్ఏక్యూల గురించి వివరాలను తెలుసుకుందాం. పేటీఎం యాప్, దాని సేవలు మార్చి 15 తర్వాత పని చేస్తూనే ఉంటాయా? అవును, వినియోగదారులు ఎటువంటి అంతరాయం లేకుండా పేటీఎం యాప్‌లో సేవలను ఉపయోగించుకోవచ్చు. పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్బాక్స్, కార్డ్ మెషీన్లు సజావుగా పనిచేస్తూనే ఉంటాయా? అవును పేటీఎం క్యూఆర్ కోడ్‌లు, సౌండ్ బాక్స్, కార్డ్ మెషీన్లు కూడా పూర్తిగా పనిచేస్తాయి. ఇది వారి రోజు వారీ లావాదేవీల కోసం ఈ సేవలపై ఆధారపడే మిలియన్ల మంది వినియోగదారులు, వ్యాపారులకు నిరంతర సౌలభ్యాన్ని అందిస్తుంది. టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చా? పేటీఎం యాప్‌లోని చలనచిత్రాలు, ఈవెంట్లు, ప్రయాణం (మెట్రో, ఫ్లైట్, రైలు, బస్సు) టిక్కెట్ బుకింగ్స్, మరిన్నింటితో సహా అన్ని ఇతర సేవలు పూర్తిగా పనిచేస్తాయి. రీచార్జ్ చేసుకోవచ్చా..? వినియోగదారులు తమ మొబైల్ ఫోన్, డీటీహెచ్ లేదా ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లను రీఛార్జ్ చేయడం కొనసాగించవచ్చు. పేటీఎం యాప్ ద్వారా నేరుగా అన్ని యుటిలిటీ బిల్లులను (విద్యుత్, నీరు, గ్యాస్, ఇంటర్నెట్) సులభంగా చెల్లించవచ్చు. పేటీఎం డీల్స్ రెస్టారెంట్ ఆఫర్లు అవును పేటీఎం డీల్స్ మునుపటిలాగా మార్చి 15 తర్వాత కూడా నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయి. వినియోగదారులు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఆఫర్లు, డిస్కౌంట్లను ఆస్వాదించడాన్ని సిలిండర్లు, విద్యుత్ బిల్లులు కట్టవచ్చా? అవును, మీరు ఈ సదుపాయాన్ని కొనసాగించవచ్చు. బీమా కొనుగోలు వినియోగదారులు బైక్, కారు, ఆరోగ్యం, మరిన్నింటి కోసం కొత్త బీమా పాలసీలను కొనుగోలు చేయడం కొనసాగించవచ్చు లేదా పేటీఎం యాప్‌ను ఉపయోగించి ప్రీమియంలు చెల్లించవచ్చు. ఫాస్టాగ్‌ను కొనుగోలు చేయవచ్చా..? అవును ఇప్పటికే పేటీఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫాస్టాగ్స్‌ను అందిస్తుంది. అలాగే పేటీఎం యాప్‌లో ఇతర భాగస్వామ్య బ్యాంకుల ఫాస్టాగ్ రీఛార్జ్‌లను కూడా అందిస్తుంది. అయితే మీరు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్లను కొనుగోలు చేయలేరు పెట్టుబడులు సురక్షితమేనా..? పేటీఎం మనీతో ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ కస్టమర్ల పెట్టుబడులు సురక్షితంగా ఉన్నాయి. పేటీఎం మనీ లిమిటెడ్ సెబీ-నియంత్రణ మరియు పూర్తిగా కట్టుబడి ఉంది. పేటీఎం యాప్‌లో బంగారం కొనడం లేదా అమ్మవచ్చా..? మీరు పేటీఎం యాప్‌లో డిజిటల్ బంగారాన్ని కొనడం లేదా అమ్మడం కొనసాగించవచ్చు. అలాగే మీ పేటీఎం గోల్డ్ ఇన్వెస్ట్మెంట్స్ పని చేస్తున్నాయి. ఎంఎంటీసీ-పీఏఎంపీతో రక్షణ ఉంటుంది.




## ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను ఎలా మార్చాలి?




ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది. అయితే మొబైల్ నంబర్ లింక్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆన్‌లైన్ ఆధార్ ధృవీకరణకు మొబైల్ నంబర్ అవసరం. అలాగే ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను మార్చుకోవచ్చు. మొబైల్ నంబర్‌ని ఆధార్ కార్డ్‌కి లింక్ చేయడం ఎలా? మీకు సమీపంలోని ఏదైనా ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లండి. అక్కడి సిబ్బంది నుంచి సంబంధిత ఫారాన్ని పొంది నింపాలి. ఆ తర్వాత మీ వేలి బయోమెట్రిక్ తీసుకుంటారు. డేటాబేస్‌లోకి లాగిన్ అవుతుంది. ఇప్పుడు మొబైల్ నంబర్ మీ ఆధార్ డేటాబేస్‌కు జోడించబడుతుంది. దీని కోసం 50 రూపాయల చార్జ్ చేయబడం జరుగుతుంది. మొబైల్ నంబర్‌ను మార్చడం ఎలా? ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కి వెళ్లి సంబంధిత ఫారమ్‌ను పొంది నింపండి. మీ బయోమెట్రిక్ ద్వారా ఆధార్ లాగిన్ అవుతుంది. ఇప్పుడు దానికి మీ కొత్త మొబైల్ నంబర్‌ను జోడించండి. 30 రోజుల్లోగా ఆధార్ డేటాబేస్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ అవుతుంది. ఈ సేవకు రూ.50 చార్జీ ఉంటుంది. ఇదిలా ఉండగా, ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే ఎంపిక ఇప్పుడు నిలిపివేయబడింది. ఆధార్ కేంద్రానికి వెళ్లకుండానే ఆధార్ సేవ పొందేందుకు మార్గం ఉంది. ఇండియా పోస్ట్ సర్వీస్ వెబ్‌సైట్ ద్వారా ఇది సాధ్యమవుతుంది. దీని కోసం ఇక్కడున్న లింక్‌ను క్లిక్ చేయాల్సి ఉంటుంది. పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ మొదలైన వివరాలను పూరించండి. ఆ తర్వాత సర్వీస్ డ్రాప్‌డౌన్‌లో ఆధార్ సేవలను ఎంచుకోండి ఇక్కడ ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రెండు ఎంపికలు ఉంటాయి. ఆధార్ నమోదు, ఆధార్‌కు మొబైల్ లింక్ చేయడం. మొబైల్ లింకింగ్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోండి. మొబైల్‌లో వచ్చిన ని నమోదు చేసి సమర్పించండి. అప్పీల్ మీ సమీపంలోని పోస్టాఫీసుకు వెళుతుంది. ఒక అధికారి మీ వద్దకు వచ్చి ధృవీకరణ చేస్తారు.

# చందన



## వేరబుల్ ఆర్ట్! పెయింటింగ్ అనేది కాన్వాస్ మీదే చేయనక్కర్లేదు..

ముంబైకి చెందిన కనికా అదానీ 'ది స్టూడియో ప్రాజెక్ట్' ద్వారా బ్యాగ్‌లు, పాస్‌పోర్ట్ కవర్‌లు, సూట్‌కేస్‌ల వరకు రకరకాల ప్రొడక్ట్‌లకు క్రియేటివ్ ట్విస్ట్ ఇస్తోంది. ఫ్రెండ్ పుట్టినరోజును దృష్టిలో పెట్టుకొని ఆమె షూస్‌ను పెయింట్ చేసి స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తే మంచి స్పందన వచ్చింది. 'వేరబుల్ ఆర్ట్'పై కనిక ఆసక్తి అంతకంతకూ పెరుగుతూపోయి వృత్తిగా మారడానికి ఎంతో కాలం పట్టలేదు. చిన్నప్పటి నుంచి బొమ్మలు వేసేది కనిక. ఆ ఇష్టమే చికాగోలోని 'ది స్కూల్ ఆఫ్ ది ఆర్ట్ ఇనిస్టిట్యూట్'లో నాలుగు%-%సంవత్సరాల విజువల్ ఆర్ట్స్ కోర్సు చేసేలా చేసింది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పెయింటింగ్, గ్లాస్ బ్లోవింగ్, స్క్రీన్ ప్రింటింగ్, ఫిగర్ డ్రాయింగ్‌లాంటి ఎన్నో ఆర్ట్స్ నేర్చుకుంది. దీంతో పాటు 'పెయింటింగ్ అనేది కాన్వాస్ మీదే చేయనక్కర్లేదు' అనే విలువైన సత్యాన్ని తెలుసుకుంది. మన దేశానికి తిరిగి వచ్చిన తరువాత ఫుల్%-%టైమ్ జాబ్ చేసింది. ఆ తరువాత సొంతంగా ఏదైనా చేయాలని ఆలోచన చేసింది. ఆ సమయంలోనే 'పర్సనలైజేషన్' అనే ఐడియా కనిక మదిలో మెదిలింది. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో 'పర్సనలైజేషన్' కాన్సెప్ట్ ఉంది. మన దేశంలో పెద్దగా లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'ది స్టూడియోప్రాజెక్ట్'కు శ్రీకారం చుట్టింది. మొదట్లో కాన్వాస్ షూస్‌లాంటి ఫన్‌ప్రాజెక్ట్స్ చేసింది. ఇప్పుడు క్లయింట్స్ పర్సనల్ హై%-%ఎండ్ లగ్జరీప్రొడక్ట్‌లకు డిజైన్ చేస్తోంది. బ్రాండ్ కొలబ్రేషన్స్‌తో బిజీబిజీగా ఉంది. తన క్లయింట్స్‌లో సెలబ్రిటీలు కూడా ఉన్నారు.ప్రొడక్ట్ విభాగంలో కనిక పెయింట్ చేసిన ట్రావెల్ బ్యాగ్స్, పాస్‌పోర్ట్ కవర్స్ బాగా పాపులర్ అయ్యాయి.

## మీకు తెలుసా! కాఫీ ముఖానికి మేలు చేస్తుందని..

కాఫీ.. అనగానే గుర్తుకొచ్చేది.. రుచిగా, వెచ్చగా తాగవచ్చని. కానీ ఈ సమ్మర్ సీజన్‌లో వేడి అంటేనే భయపడతారు. మరి తాగడం దేనికి? అదే కాఫీ పౌడర్‌తో మీ చర్మాన్ని కాపాడుకోండి. తీవ్రమైన ఎండలకు చర్మం కమిలిపోకుండా, నల్లబడిన చర్మం తిరిగి కాంతిమంతం అవడానికి ఈ కాఫీ చిట్కాలు ఇంట్లోనే చేయండి.. ఇలా చేయండి.. కాఫీ హనీ ఫేస్ మాస్క్.. మీది నార్మల్ స్కిన్ అయితే... ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడి(ఇన్‌స్టంట్ పౌడర్ కాదు, ఫిల్టర్‌లో వేసే కాఫీ పౌడర్)లో అంతే మోతాదు తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి వేళ్లతో వలయాకారంగా మర్దన చేసి ఇరవై నిమిషాల సేపు అలాగే ఉంచాలి. ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి. కాఫీ మిల్క్ ఫేస్ మాస్క్.. మీది డ్రై స్కిన్ అయితే... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల పాలు కలపాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేయాలి. కాఫీ టర్మరిక్ యోగర్ట్ మాస్క్.. మీ ముఖం మీద మొటిమలు ఉంటే ... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో టీ స్పూన్ పసుపు, టేబుల్ స్పూన్ పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత ఐదు నిమిషాల సేపు మెల్లగా వలయాకారంగా మర్దన చేసి ఆ తర్వాత వేడి నీటితో శుభ్రం చేయాలి. కాఫీ లెమన్ మాస్క్.. మీది జిడ్డు చర్మం అయితే... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పదిహేను నిమిషాల సేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి. ఈ ప్యాక్‌లు ట్యాన్‌ను తగ్గించడంతోపాటు చర్మరంధ్రాలను శుభ్రం చేస్తాయి కాబట్టి ఈ ప్యాక్‌లు వేసిన తర్వాత ముఖానికి క్లెన్సింగ్ అవసరం ఉండదు.



# రబన్స్ రాణి.. స్త్రీశక్తిని నిరూపించిన చీనూ కాలా

కన్నతల్లి వదిలేసింది.. సవతితల్లి తరిమేసింది. తండ్రి ఇంటినుంచి గెంటేశాడు.. తండ్రితల్లుల కర్కశత్వానికి గురైనప్పుడు.. చీనూ కాలా వయసు 14 ఏండ్లు.. ముప్పయ్ ఏండ్లు గడిచాయి.. ఆనాడు నాన్న మళ్లీ పిలుస్తాడేమో అని వీధి మలుపు వరకు వెక్కి వెక్కి ఏడుస్తూ, వెనక్కి వెనక్కి చూస్తూ నడిచిన ఆ అమ్మాయి.. ఇప్పుడు వందకోట్లకు పడగలెత్తింది. ఇమిటేషన్ జువెలరీ రంగంలో అందరాని అందలం ఎక్కింది! రూ.300తో ఇంటి నుంచి వీధిన పడి, రుబన్స్ ఇమిటేషన్ జువెలరీని స్థాపించి.. స్త్రీశక్తిని నిరూపించిన చీనూ కాలా కహానీ ఇది%ౌ జష్ట్రఅఅబ ఖుశ్రీఖు% ఎ ముంబయిలోని ఓ ఇల్లు. ఆ ఇంటి నాలుగు గోడల మధ్య, నాలుగు రోజులకోసారి యుద్ధం జరిగేది! చీనూ తల్లిదండ్రుల మాటల తూటాలు చిట్టిగుండెను బలంగా గాయపరిచేవి. ఓ రోజు గొడవ మరింత పెద్దదైంది. చీనూ ఆందోళనా పెరిగింది. కాసేపటికి బట్టలు సర్దుకొని చీనూ తల్లి ఎక్కడికో పయనమైంది. తననూ వెంట తీసుకెళ్తుందేమోనని తల్లి వంక ఆశగా చూసింది. కూతురు వైపు చూడకుండా గడప దాటిందామె. దుబాయ్‌కి వెళ్లిందని కొన్నాళ్లకు తెలిసింది. తల్లి జ్ఞాపకాలు మరవకముందే తండ్రి వెంట మరో మహిళ ఇంట్లో అడుగుపెట్టింది. తనకు తల్లిలేని లోటు తీర్చడానికి డాక్టర్ నాన్న మళ్లీ పెండ్లి చేసుకున్నాడేమో అని సంబురపడింది చీనూ. వచ్చినామె సవతి తల్లి అని రోజుల వ్యవధిలోనే అర్థమైపోయింది. అంతకుముందు అడపాదడపా అయినా ప్రేమగా మాట్లాడే తండ్రి కొత్తమ్మ వచ్చాక కసురుకోవడమే పనిగా పెట్టుకున్నాడు. ఓ రోజు రాత్రి చీనూ జబ్బ పట్టుకొని బరబరా ఈడ్చుకొచ్చి.. వీధిలోకి గెంటేశాడు. తలుపు దబాలున మూసేశాడు. అప్పుడు చీనూ వయసు 14 ఏండ్లు. పగటి పూటే ఆడపిల్లలపై పగబట్టినట్టుండే ముంబయి నగరం రాత్రి వేళ మరింత భయంకరంగా కనిపించింది. తన దురదృష్టాన్ని నిందించుకుంటూ.. భారంగా అడుగులు వేసింది చిన్నారి చీనూ. ఆ రాత్రి గండంగానే గడిచింది. తెల్లారింది.. ఆటో సౌండ్లు, కారు హారన్లు చీనూ చెవినపడ్డాయి. చెవులు రిక్కించి విన్నా.. సవతి తల్లి శాపనార్థాలు వినిపించలేదు. చుట్టూ కలియచూసినా ఉరిమురిమి చూసే తండ్రి కండ్లు కనిపించలేదు. ఏదో ఉత్సాహం చీనూకు ధైర్యం నూరిపోసింది. ఆమె నడకలో తడబాటు పోయింది. మాటల్లో బెరుకు మాయమైంది. బతకాలి, ఉన్నతంగా ఎదగాలి, తనను కాదన్న వారు కుళ్లుకునే స్థాయికి వెళ్లాలి అని నిర్ణయించుకుంది. చేతిలో చూస్తే రూ.300 మాత్రమే ఉన్నాయి. కానీ, మొండితనాన్నే ఆభరణంగా చేసుకుంది. చాలా రోజులు ముంబయి వీధులు, రైల్వేస్టేషన్‌లే అడ్డాగా బతికింది. కనిపించిన ప్రతి ఒక్కరినీ పని ఇవ్వమని బతిమాలింది. చదివింది ఏడో తరగతి. పైగా 18 ఏండ్లు నిండని అమ్మాయిని పనిలో పెట్టుకుంటే.. లేనిపోని సమస్య అనుకొని ఆమె అభ్యర్థనను ఎవరూ పట్టించుకోలేదు. వెంట ఉన్న



మూడువందలూ అయిపోయాక కూడా ఇంటికి వెళ్లాలనుకోలేదు. 'ఆకలితో చావనైనా చస్తాను కానీ, మళ్లీ ఇంటి గడప తొక్కను' అనుకున్నా అని చెబుతుంది చీనూ. మరో వారం గడిచింది. చీనూ ఓ మహిళ కంటపడింది. తల్లికన్నా మిన్నగా ఆదరించింది. ఓ కంపెనీలో సేల్స్‌గాళ్ ఉద్యోగం ఇప్పించింది. ఇంటింటికీ వెళ్లి నిత్యావసర వస్తువులు అమ్మడం పని. ఎన్ని ఎక్కువ అమ్మితే అంత కమీషన్. తొలినాళ్లలో ఏ ఇంటి గడప తొక్కినా ఛీత్కారాలే ఎదురయ్యాయి. ఎవరైనా ముఖం మీదే తలుపు వేస్తే.. తన తండ్రి గుర్తొచ్చి బిక్కచచ్చేది. సాయంత్రానికి ఎన్నోకొన్ని వస్తువులు అమ్మితేగానీ, పైసలు పుట్టవు. తిండికి మాడుతూ నెలల తరబడి అదే ఉద్యోగం చేసింది. ఇంటింటికీ తిరగడం వల్ల పెరిగిన పరిచయాలతో మూడేండ్ల తర్వాత సూరత్‌లో ఓ ఉద్యోగం ఉందని తెలిసింది. అక్కడ ఓ కంపెనీలో కాస్త మంచి ఉద్యోగమే వచ్చింది. అదీ సేల్స్‌కు సంబంధించినదే! చీనూకు జీవితంపై కాస్త నమ్మకం కుదిరింది. సూరత్‌లో ఉద్యోగం చేస్తున్న రోజుల్లోనే అమిత్ పరిచయమయ్యాడు. అతనిది ఉత్తర్‌ప్రదేశ్. ఎంబీయే చదివాడు. ఒకరినొకరు ఇష్టపడ్డారు. 2004లో పెండ్లి చేసుకున్నారు. తర్వాత కొత్త జంట బెంగళూరుకు మకాం మార్చింది. ముంబయిలో ఇంటింటికీ తిరిగి సేల్స్ చేయడంతో తెలియకుండానే చీనూకు మార్కెటింగ్‌పై పట్టు చిక్కింది. కష్టపడి సంపాదించిన రూపాయిని పాపాయి కన్నా భద్రంగా దాచుకోవడం అలవాటు కావడంతో.. ఫైనాన్స్ పాఠాలూ ఒంటబట్టాయి. భర్త అమిత్ సహకారం తనలోని సృజనాత్మకతను తట్టిలేపింది. 2007లో భార్యాభర్తలు ఇద్దరూ ఓ మాడల్‌ను కలిశారు. చీనూను చూసిన ఆమె 'నువ్వు చాలా అందంగా ఉన్నావ్. మాడలింగ్ చేయమ'న్నది. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి ఎరుక అనుకొని అదే ఏడాది మిసెస్ ఇండియా అందాల పోటీలో చీనూ పాల్గొన్నది. టాప్ 10లో నిలిచింది. మిసెస్ ఇండియా ఇచ్చిన ప్రోత్సాహంతో ఫ్యాషన్ పాఠాలు నేర్చుకుంది. మాడలింగ్ సిద్ధాంతాలు అర్థం చేసుకుంది. మేకప్ మెలకువలు ఒడిసి పట్టింది. ఇంట్లోనే బ్యూటీ సెలూన్ మొదలుపెట్టింది. బ్యూటీ ప్రపంచంలో నగలకు గిరాకీ ఎక్కువని ఆమెకు అర్థమైంది. ఒక మహిళగా ఆభరణాలంటే అతివలకు ఎంత ఇష్టమో తనకు బాగా తెలుసు! నగలపై ఎంత మోజు ఉన్నా.. బంగారంతో ఎంతమంది చేయించుకోగలరు! దీంతో ఇమిటేషన్ జువెలరీపై చీనూ కన్నుపడింది. అప్పటికే ఆర్టిఫీషియల్ ఆర్నమెంట్స్ జమానా మొదలైనా.. వాటి నాణ్యత అంతంత మాత్రమే కావడంతో ఆదరణ తక్కువగా ఉండేది! కృత్రిమ ఆభరణాల తయారీ, విక్రయాలపై పరిశోధనలు చేసింది. రకరకాల ప్రాంతాలు తిరిగింది. లోకల్ తయారీదారులను కలుసుకుంది. నగల డిజైన్లకు తానే రూపకల్పన చేసింది. ఏ డ్రెస్‌కు ఎలాంటి ఆభరణాలు వేసుకుంటే బాగుంటుందో సూత్రాలు కనిపెట్టింది. ఇన్ని చేసినా.. పెట్టుబడికి వెదుకులాటే! ఎట్టకేలకు 2014లో చీనూ తన కల నెరవేరేదిశగా మొదటి అడుగు వేసింది. భర్త జీతం నుంచి పొదుపు చేసిన రూ.3 లక్షల పెట్టుబడితో ఇమిటేషన్ జువెలరీ విక్రయాలకు తెర తీసింది. బెంగళూరులో ఓ మాల్‌లో చిన్న మడిగ అద్దెకు తీసుకొని 'రుబన్స్' జువెలరీ ప్రారంభించింది. నెలవారీ అద్దె రూ.80వేలు. మొదటిరోజు రూ.1,500 అమ్మకాలు జరిగాయి. వారం తిరిగింది.. చీనూ దశ మారింది. మాల్‌కు వచ్చిన ఆడవాళ్లు.. ఆమె ఆభరణాల దుకాణం దగ్గర రిలీజ్ సినిమా టికెట్ల కోసం వేచి ఉన్నట్టు గుమిగూడటం మొదలైంది. చీనూ మాటకారితనం మగువల మనసును దోచేసేది. ఒక గొలుసు కొందామని వచ్చివాళ్లు.. పదేసి ఆభరణాలు తీసుకునేలా చేయగలిగేది. క్రమంగా అమ్మకాలు జోరందుకున్నాయి. మరో రెండు మాల్స్‌లో 'రుబన్స్' షాపులు వెలిశాయి. నగల నాణ్యత, డిజైన్స్ అదిరిపోయేసరికి ఇమిటేషన్ నగల్లో 'రుబన్స్' ట్రెండ్ సెట్టర్ అయింది. అనతికాలంలోనే బెంగళూరులో స్టోర్ల సంఖ్య ఏడుకు పెరిగింది. 2017 తర్వాత ఆన్‌లైన్ అంగట్లోనూ 'రుబన్స్' మెరుపులు మొదలయ్యాయి. 'ఇప్పుడు మేము రోజూ 2,500 వరకు ఆర్డర్లు అందుకుంటున్నాం. మా ఉత్పత్తుల ధరలు రూ.500 నుంచి రూ.10వేల వరకు ఉన్నాయి. మా వార్షిక టర్నోవర్ రూ.100 కోట్లకు చేరుకుంది. ఒకప్పుడు ఉపాధి కోసం ముంబయి వీధుల్లో తిరిగిన నేను.. ఇప్పుడు వందలమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నా!' అని గర్వంగా చెబుతున్న చీనూ కాలా ఎందరికో ఆదర్శం అనడంలో ఇంకా సందేహం ఎందుకు?!

# ఆరెంజ్ జ్యూస్ తీసుకుంటే ఎన్ని లాభాలో తెలుసా



వేసవికాలం వచ్చిందంటే శరీరానికి ఎక్కువగా నీటి అవసరం ఉంటుంది. వేసవిలో శరీరానికి కావలసిన తగినంత నీటిని తాగడం మాత్రమే కాదు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని పండ్ల రసాలను తాగడం కూడా ఎంతో మంచిది. వేసవిలో ఆరెంజ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. నారింజ పండ్లలో శరీరానికి అవసరమైన పోషకాలు తగిన మోతాదులో ఉంటాయి. ఇందులో విటమిన్ సి లభిస్తుంది. వేసవిలో ఆరెంజ్ జ్యూస్ తో జీర్ణ వ్యవస్థ మెరుగుదల
వేసవిలో ఆరెంజ్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల ఆరెంజ్ జ్యూస్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. అతిసారం, అజీర్ణం వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడంలో ఆరెంజ్ జ్యూస్ ఎంతో సహాయపడుతుంది. కళ్ళ సమస్యల నుండి ఉపశమనం ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతిరోజు ఆరంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల కంటి సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది ఇందులో ఉండే విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యం బాగుపడుతుంది. అంతేకాదు విటమిన్ సి పుష్కలంగా ఉండే ఆరెంజ్ జ్యూస్ ను ప్రతిరోజు తీసుకోవడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మానికి ఆరోగ్యం వేసవిలో ప్రతిరోజు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది చర్మానికి మెరుపును ఇస్తుంది. ఆరెంజ్ జ్యూస్ ను ప్రతిరోజు తాగడం వల్ల మన శరీరంలో రక్తం పెరుగుతుంది. ఆరెంజ్ లో ఉండే విటమిన్ సి, ఐరన్ శోషణ ను పెంచడంలో సహాయపడుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతిరోజు ఆరెంజ్ జ్యూస్ తీసుకుంటే శరీరం బలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఎనర్జీని ఇస్తుంది. బలహీనత ఉన్నవారు దాని నుండి ఉపశమనం పొందడానికి ఆరెంజ్ జ్యూస్ ను తాగవచ్చు. ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి పోషకాలను అందించి ఎనర్జీని ఇస్తుంది. కూల్ డ్రింక్స్ తాగేకంటే ఆరెంజ్ జ్యూస్ తాగటం అన్ని విధాలా శ్రేయస్కరం.

# ఈ ఆహారాలతో మంచి నిద్ర.. ట్రై చెయ్యండి



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంతో పాటు సరైన నిద్ర అవసరం. నిద్ర మన జీవితంలో కీలక భూమిక పోషిస్తుంది. ప్రతిరోజు 7 గంటల నుంచి ఎనిమిది గంటలపాటు నిద్రపోతే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. మన శరీరంలో ఉండే అనేక సమస్యలను నిద్ర రిపేర్ చేస్తుంది. నిద్ర లేమి ఈ ఆహారాలతో తగ్గుతుంది అయితే చాలామంది నిద్రపోవడానికి తెగ కష్టపడుతూ ఉంటారు. సరిగ్గా నిద్రపట్టక ఇబ్బంది పడుతూ ఉంటారు. అర్ధరాత్రి లేచి కూర్చుని నిద్ర పట్టడం లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటి వారు తమ డైట్ లో కొన్ని ఆహారాలను చేర్చుకుంటే హాయిగా నిద్ర పోతారు. మరి ఆ ఆహారాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం.. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు పిఠాపురం బరిలో ఊహించని వ్యక్తి ఇవి ఆహారంలో తీసుకుంటే నిద్ర సమస్య ఉండదు మనం తీసుకునే ఆహారంలో బాదంపప్పు ఉండేలా చూసుకుంటే, బాదంపప్పు మన జ్ఞాపకశక్తిని మెరుగు పరచడంతో పాటు, నిద్రను కూడా మెరుగుపరుస్తుంది. ఇక నిద్రపోయే ముందు ఒక గ్లాసు పాలు తాగడం వల్ల హాయిగా నిద్ర పడుతుంది. విటమిన్-డి, ఒమేగా ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉండే చేపలను తినడం వల్ల కూడా నిద్రలేమి సమస్య తగ్గుతుంది. ఈ పండ్లతో హాయిగా నిద్ర పోతారు అంతేకాదు మనం తీసుకునే ఆహారంలో పండ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా కివి పండ్లు, చెర్రీస్, అరటి పండ్లు ఎక్కువగా తింటే హాయిగా నిద్ర పోతారని చెప్పొచ్చు. అరటిపండ్లలో క్యాల్షియం, మెగ్నీషియం రెండు అధికంగా ఉండటం వల్ల ఇవి కండరాలకు విశ్రాంతినిచ్చి, హాయిగా నిద్రపోయేలా చేస్తాయి. వాల్నట్స్ ఎక్కువగా తినడం వల్ల కూడా నిద్ర చక్రం మెరుగుపడుతుంది. ఇది హాయి అయిన నిద్రను మనకు ఇస్తుంది. నిద్రకు బాగా పనికొచ్చే ఆహారాలివే అంతేకాదు మనం తీసుకునే ఆహారంలో డార్క్ చాక్లెట్ కూడా నిద్రకు ఎంతో ఉపయోగపడుతుంది. ఆహారంలో ఓట్స్ చేర్చుకోవడం వల్ల హాయిగా నిద్ర పడుతుంది. తేనెను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి నిద్ర వస్తుంది. పప్పులు ప్రోటీన్లకు అద్భుతమైన మూలకం కాబట్టి, మన ఆహారంలో పప్పులు ఎక్కువగా ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్ర వస్తుంది. కాబట్టి నిద్రలేమి సమస్యతో బాధపడేవారు సుఖంగా నిద్ర పోవడానికి ఈ ఆహారాలను మీ భోజనంలో ఉండేలా చూసుకోండి.

# 30 ఏళ్ల వయస్సులో స్లిమ్‌గా మారాలంటే ఈ 6అలవాట్లను అలవర్చుకోండి.. ఇక మీకు తిరుగుండదంతే..



ప్రస్తుత కాలంలో అధిక బరువు సమస్య చాలామందిని వెంటాడుతోంది. అయితే, బరువు తగ్గించే ప్రయాణాన్ని ఏ వయసులోనైనా ప్రారంభించవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, బరువు తగ్గే ప్రయాణంలో శరీర సామర్థ్యం కూడా మారుతుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, వయస్సు ప్రకారం బరువు తగ్గించే ప్రణాళికను రూపొందించడం చాలా ముఖ్యమంటున్నారు ఆరోగ్య నిపుణులు.. 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు ఊబకాయాన్ని కలిగి ఉంటారు. మీరు కూడా ఇందులో ఒకరిగా ఉన్నట్లయితే, జిమ్‌లో చేరే ముందు, ఖచ్చితంగా ఇక్కడ పేర్కొన్న చిట్కాలను అనుసరించండి. ఎందుకంటే ఇది శరీరాన్ని కొవ్వు రహితంగా మార్చడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాధారణంగా చాలా మంది దీనిని విస్మరిస్తారు.. జిమ్‌కి వెళ్లిన తర్వాత కూడా అలాంటివారు చాలా కాలం పాటు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. ఒత్తిడి లేకుండా ఉండటం: 30 ఏళ్ల వయసులో టెన్షన్‌కు లోటు ఉండదు.. కానీ ఒత్తిడి మీ బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మదిస్తుందని అర్థం చేసుకోవడం ముఖ్యం.. తక్కువ కేలరీలు తీసుకోవడం, తీవ్రంగా వ్యాయామం చేయడం ద్వారా మీరు ఎంత ప్రయత్నించినా బరువు తగ్గరు.. ఈ క్రమంలో తరచూ ఒత్తిడికి గురైతే, బరువు తగ్గడం కూడా కష్టమవుతుంది.. నిద్రకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: చాలా మంది నిద్రకు ప్రాధాన్యత ఇవ్వరు. అలాంటి వారిలో నిద్రించడానికి లేదా లేవడానికి ఎటువంటి నిర్ణీత సమయం ఉండదు. అంతేకాకుండా 6-7 గంటలు తగినంత నిద్రపోతున్నారా లేదా అనే దానిపై శ్రద్ధ చూపరు. నిద్రలేమి ఊబకాయంతో సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు తగినంత సేపు నిద్రపోవడం చాలా ముఖ్యం.. చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్‌కు దూరంగా ఉండండి: 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, బరువు తగ్గడం చాలా కష్టం అవుతుంది. ఎందుకంటే ఇవన్నీ శరీరంలో కొవ్వును పెంచడానికి పని చేస్తాయి. డైట్ సోడాను క్యాలరీ ఫ్రీ డ్రింక్ అని పిలిచినప్పటికీ, దానికి జోడించిన కృత్రిమ స్వీటెనర్ ఆరోగ్యానికి హానికరం.. జంక్ ఫుడ్స్ కాకుండా ఇంటి ఆహారాన్ని తినండి: జంక్ ఫుడ్స్ తినే వారికి ఊబకాయం అనేది అతిపెద్ద సమస్యగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు స్థూలకాయాన్ని వదిలించుకోవాలనుకుంటే ముందుగా మీ ఆహారం నుండి జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ పూర్తిగా తొలగించండి. బదులుగా ఇంటి ఆహారాన్ని తినండి. మీకు మీరే వంట చేసుకుంటే ఈ ప్రక్రియ మీకు చికిత్స లాగా కూడా ఉంటుంది. వేగంగా తినడం, ఆకలితో ఉండటం లాంటివి చేయకండి: బరువు తగ్గడంలో ఉపవాస ప్రణాళిక ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఇది ఆకలికి పూర్తిగా భిన్నమైనది. ఎందుకంటే ఇందులో మీరు ఆహారాన్ని పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు. బదులుగా, ఇందులో మీరు ఆహారం, నాణ్యత, పరిమాణంపై శ్రద్ధ వహించాలి. మీకు ఆకలిగా అనిపించినప్పుడు మాత్రమే మీరు ఆహారం తినేలా చూసుకోవాలి.. మీ కడుపుని ఎప్పుడూ ఖాళీగా ఉంచకండి.. వేగంగా కూడా తినకండి.. ప్రొటీన్: బరువు తగ్గడానికి ప్రతి భోజనంలో ప్రోటీన్‌ను చేర్చుకోండి.. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇంకా కేలరీలను బర్న్ చేయడానికి అవసరం. కండరాలు, ఎముకలను నిర్మించడంలో ప్రోటీన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## టీబీ రోగుల్లో కనిపించని దగ్గు లక్షణం.. ఆందోళ చెందుతోన్న వైద్య నిపుణులు! ఎందుకంటే..

భారత్‌తోసహా ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేట క్షయవ్యాధి కేసులు గణనీయంగా నమోదవుతున్నాయి. మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి చాలా సందర్భాలలో ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే కొంతమందికి కిడ్నీ, మెదడు, వెన్నెముకలో కూడా వ్యాధి వస్తుంది. అత్యంత సాధారణ లక్షణం నిరంతర దగ్గు. అందుకే మూడు వారాల పాటు దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే దగ్గు రాకపోయినా ఒక వ్యక్తి టీబీ బారిన పడతాడా? అనే సందేహం మీకు కలిగి ఉంటుంది. దీని గురించి వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది టీబీ రోగుల్లో దగ్గు వంటి లక్షణాలు కనిపించవని తాజా పరిశోధనలో వెల్లడైంది. ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఆసియాలో తో బాధపడుతున్న వారిలో 80 శాతం మందిలో దగ్గు లక్షణాలు లేవని పేర్కొంది. శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే టిబి రోగులలో నిరంతర దగ్గు వంటి లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయట నిజానికి, టీబీ రోగుల్లో దగ్గు లక్షణాలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని పరిశోధకులు అంటున్నారు. దగ్గు వంటి ప్రధాన లక్షణాలు రోగులలో ఎందుకు కనిపించవు అనే విషయంపై పరిశోధకులు మరింత కృషి చేయాలని నిపుణులు అంటున్నారు. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో హెచ్‌ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌హెచ్ ఘోటేకర్ మాట్లాడుతూ.. టీబీ రోగులలో నిరంతర దగ్గు చాలా ముఖ్యమైన లక్షణం. ఇక వేళ రోగిలో దగ్గు కనిపించకపోతే టీబీ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో బాధితులు విఫలం అవుతారు. బాధితుల్లో దగ్గు లక్షణాలు కనిపించకపోవడం అనే విషయంపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ లక్షణాలు కనిపించకపోతే టీబీని గుర్తించడంలో మరింత జాప్యం జరుగుతుంది.



దీనివల్ల వ్యాధి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఇతర అవయవాలకు కూడా టీబీ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది మరణానికి దారి తీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఇతర లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరం. దగ్గు కాకుండా టీబీ వ్యాధిగ్రస్తుల్లో కనిపించే ఇతర ఈ లక్షణాలు ఏవంటే.. టీబీ ప్రధాన లక్షణాలు ఏవంటే.. బరువు వేగంగా తగ్గిపోవడం, రాత్రి వేళల్లో చెమటలు, ఎప్పుడూ అలసిపోతూ ఉండటం, ఛాతి నొప్పి శ్లేష్మం, రక్తంతో దగ్గు

## క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ మళ్లీ ఎందుకు తిరగబెడుతోంది..? దీనిని అడ్డుకోలేమా..

క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని గుల్ల చేస్తుంది. చికిత్స కూడా అదే స్థాయిలో తీవ్ర వేధనకు గురి చేస్తుంది. అయితే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్.. వంటి సందర్భాల్లో చికిత్స విజయవంతంగా పూర్తైన తర్వాత.. పూర్తిగా కోలుకుంటారు. కానీ 25 ఏళ్లు, 30 ఏళ్ల తర్వాత మళ్లీ క్యాన్సర్ బయటపడుతుంది. ఇలాంటి వారి జీవితాల్లో క్యాన్సర్ మరోసారి విధ్వంసం సృష్టించింది. దీంతో క్యాన్సర్ చికిత్స తర్వాత, ఈ వ్యాధి మళ్లీ మళ్లీ ఎందుకు పునరావృతమవుతుంది? అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గతంతో పోల్చితే ఈ వ్యాధి గురించి ప్రజలు ప్రస్తుతం మరింత అవగాహనతో ఉన్నారు. అందువల్ల సకాలంలో రెగ్యులర్ చెకప్‌ల కారణంగా ఎక్కువ కేసులు గుర్తించి చికిత్స తీసుకుంటున్నారు. చాలా మంది క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించ గలుగుతున్నారు. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రజలు క్యాన్సర్ నుంచి విముక్తి పొందుతున్నారు. అయితే ఒకసారి క్యాన్సర్ నయమైన తర్వాత, అది ఇతర అవయవాలలో అభివృద్ధి చెందడం లేదంటే అదే భాగంలో తిరిగి విజృంభించడం వంటివి ఎందుకు జరుగుతాయో.. అందుకు కారణం ఏమోటో ఇక్కడ తెలుసుకుందాం.. నిపుణులు ఏమంటారు? క్యాన్సర్ వెనుక కారణం కణాల అనియంత్రిత పెరుగుదల. దీని వెనుక మన అనారోగ్య జీవనశైలి, అధిక ధూమపానం, ఇతర కారణాలు ఉన్నాయి. కానీ చాలా సందర్భాలలో క్యాన్సర్ నయమైతే, అది శరీరంలోని ఇతర భాగాలలో మళ్లీ సంభవిస్తుందని డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. క్యాన్సర్ మళ్లీ ఎందుకు వస్తుంది? క్యాన్సర్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది చాలా సందర్భాలలో నయమైన తర్వాత మళ్లీ వస్తుంది. నేడు, క్యాన్సర్ చికిత్సకు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నయం చేస్తాయి. అయితే క్యాన్సర్ పునరావృతానికి మాత్రం అనేక కారణాలు కారణమవుతాయి. పునరావృతమయ్యే క్యాన్సర్ వెనుక ఉన్న అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. ఒకసారి నయమైన తర్వాత రోగి మళ్లీ తన పాత అనారోగ్య అలవాట్లను అనుసరించడం ప్రారంభిస్తే క్యాన్సర్ పునరావృతమయ్యే ప్రమాదం పెరుగుతుంది. అధిక ధూమపానం, పొగాకు వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ నయమైన తర్వాత, మళ్లీ వీటిని తీసుకునే వారికి మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అనేక సందర్భాల్లో, కుటుంబ చరిత్ర కూడా క్యాన్సర్ పునరావృతానికి కారణం అవుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలు మిగిలి ఉండటం వల్ల మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు చికిత్స చేసినప్పటికీ కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో చురుకుగా ఉండి మళ్లీ క్యాన్సర్‌గా మారుతాయి. ఈ కణాలు శరీరంలోని ఇతర భాగాలలో కూడా అభివృద్ధి చెంది క్యాన్సర్‌కు కారణం అవుతాయి. మహిళల్లో చిన్న వయసులోనే గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. నేటి కల్తీ యుగంలో, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను గుర్తించడానికి స్కాన్ చేసుకోవాలి. క్యాన్సర్ నయమైన తర్వాత, వైద్యులు మొత్తం శరీరాన్ని స్కాన్ చేయకపోతే మళ్లీ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది.



## ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..! బరువు తగ్గి, ఎముకలు బలంగా ఉంటాయ్..!



బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి : బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబెట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది మరియు బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియా విత్తనాలను కూడా అందులో కలుపుకోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటం వల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది.ఇదిశరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

## అధిక రక్తపోటును ఇలా కూడా గుర్తించవచ్చు..

కానీ పరీక్షల చేయించుకున్న తర్వాత గానీ చాలా మందికి శరీరంలో అధిక రక్తపోటు ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి మైకము, భయము, చెమట, నిద్రలేమి అధిక రక్తపోటు వంటి ప్రారంభ లక్షణాలు ద్వారా అధిక రక్తపోటును గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. కానీ ఈ లక్షణాలు చాలా సాధారణం. వీటి ద్వారా మాత్రమే అధిక రక్తపోటుతో బాధపడుతున్నారా లేదా అని నిర్ధారించడం సాధ్యం కాదు. 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' ప్రకారం.. కళ్లు ఎరుపు రంగులోకి మారడం, కనుగుడ్డుపై ఎర్రటి రక్తపు ఛాయలు కనిపించడాన్ని సబ్‌కంజంక్టివల్ హెమరేజ్ అని పిలుస్తారు. ఇది అధిక రక్తపోటు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిక్ రోగుల కంటి రంగు కూడా కొన్నిసార్లు ఎరుపు రంగులో ఉంటుంది. ఇవే లక్షణాలు అధిక రక్తపోటు ఉన్న రోగులలో కూడా కనిపిస్తాయి. ఫలితంగా, ఇది రెండు వ్యాధుల సాధారణ లక్షణంగా పరిగణిస్తుంటారు. ముఖం ఎర్రబడటం, ఎరుపు కళ్ళు అధిక రక్తపోటు ప్రారంభ సంకేతాలు. ముఖంలోని రక్తనాళాలు పల్చగా మారినప్పుడు ముఖం ఎర్రబారడం జరుగుతుంది. కాబట్టి మీరు ఈ విషయాలన్నీ గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!



క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యూరీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.



# పుష్ప 2 సినిమాకు వద్దనడంతో యువతి ఆత్మహత్యాయత్నం




పుష్ప 2 సినిమాకి వెళదాం అంటే బాయ్ ఫ్రెండ్ వద్దనడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ ఘటన జరుగగా.. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో కంటే నార్త్‌లోనే ఈ సినిమాని చూడటానికి జనాలు ఎక్కువగా క్యూ కడుతున్నారు. అయితే ఈ సినిమా చూడటానికి తన ప్రియుడు నిరాకరించాడన్న కారణంతో ఒక యువతి సుసైడ్ చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బనారస్ హిందూ యూనివర్శిటీ అనుబంధ కళాశాలలో చదువుతున్న 22 ఏండ్ల యువతి తన ప్రియుడితో కలిసి ట్రిప్? కోసం వారణాసి వెళ్లింది. ఇద్దరు కలిసి ఒక హొటల్‌లో దిగిన అనంతరం.. తనను పుష్ప 2 సినిమాకి తీసుకువెళ్లమని బాయ్ ఫ్రెండ్ కోరింది. అయితే ప్రియురాలి కోరికను అతడు నిరాకరించడంతో మనస్తాపం చెందిన యువతి.. హొటల్ మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు ప్రియుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.

# న్యాయ పోరాటంలో అనుమప పరమేశ్వర్

మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.



# పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది. మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.



# చివరకు మిగిలేది అదే

## - అనన్యపాండే

'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# నేను చాలా రఫ్

## - ఐశ్వర్యశర్మ

'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.



# నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది..

## - రామ్‌చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు



కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.

# ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా అదే..?

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.





Printed & Published Owned by, B.Srinivas,H No:6-3-439,Kishan Nagar,Karimnagar, Telangana,505001.Printed at Sri Balaji Printing Press.
H No. 4-4-55, Tilak Road, Karimnagar.(TS). RNI No: APTEL/2006/19056, Cell : 63055 84064,